స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

తేతవరంవద్ద వాగులో కొట్టుకుపోయి 3 గురి మృతి

కర్నూలు జూన్ 4: గత శనివారం రాత్రి యిక్కడికి 8 మైళ్ల దూరానగల తేతవరంవద్ద ఒక వాగును రెండెడ్లబండిలో దాటుతున్న ఒక కుటుంబం ఆ వాగుకు ఆకస్మాత్తుగా వరదలు రావడంతో కొట్టుకు పోయి మరణించింది- వాగునుదాటుతుండగా నాటి వర్షాలవల్ల ఆకస్మాత్తు వరదలు వచ్చి బండి కొట్టుకుపోయింది- బండివాడు మాత్రం తుపాకిపట్టు ఆధారంగా బతికి ఒడ్డుచేరాడు- బండిలో ఉన్న తల్లి, కూతురు, కుమారుడు వాగులో మరణించారు-

రైలుప్రమాదం దర్యాప్తుకై పోలీసు కుక్కలు

మద్రాసు జూన్ 4: పూనా-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ప్రమాదం కారణాలను గురించి బెంగుళూరులోని రైల్వే భద్రతా వ్యవహారాల దక్షిణ మండలం అడిషనల్ కమీషనర్ (శ్రీ) హెచ్-ఎస్- హస్తు రేవు హుల్లీలో విచారణ ప్రారంభిస్తారు- ఒకవేళ యీ ప్రమాదం విధ్వంసక కార్యక్రమమే అయితే నేరస్తుల్ని పట్టుకోడానికై మద్రాసు నుండి రెండు పోలీసు కుక్కలు మరో రైల్వే పోలీసు కుక్క నేడు బెల్గాంకు పంపబడ్డాయికూడా. రైల్వేలడిప్యూటీ మంత్రి షానవాజ్‌ఖాన్, రైల్వే బోర్డు అధ్యక్షుడూ ప్రమాద స్థలానికి నేడే ఢిల్లీనుండి బయలుదేరారు- (ప్రమాదంవార్త 8వ పేజీలో—సం:)

సంపుటి 15 సంచిక 146 | హైదరాబాద్ మంగళవారం 5.6.1962 | 4 పేజీలు 7 నయాపైసలు

కాంగ్రెసు నూతనాధ్యక్షుని పేరు ఇంకా నిర్ణయం కాలేదట

చిన్న రేవులఅభివృద్ధికై బృహత్ ప్రణాళిక

తయారు చేయబడుతుందని మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 4

రాష్ట్రంలోని చిన్న రేవుల అభివృద్ధికి ఒక బృహత్ప్రణాళిక తయారు చేయబడుతుందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్సు, చిన్న రేవుల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడిచట తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రేవులను దర్శించి గత వారాంతమున మంత్రి యిచటికి తిరిగివచ్చారు. నేడు ఆయన విలేఖరులతో మాట్లాడుచు 600 తీర రేఖను అభివృద్ధి పరుచుటకు పెక్కు అవకాశాలున్నాయని చెప్పారు. చిన్న రేవుల పరిస్థితి సంతృప్తికరంగా లేదు. కనుక వాటి విషయమై సమగ్రంగా పరిశీలించి ప్రణాళికద్వారా అభివృద్ధి చెందించాల్సిన అవసరముందని మంత్రి అన్నారు.

చిన్న రేవుల అభివృద్ధికై మూడవ ప్రణాళికలో కేటాయించిన రు. 45 లక్షలు చాలా స్వల్పమని, మొత్తాన్ని పెంచుటనుగూర్చి ముఖ్యమంత్రితో చర్చిస్తానని, కేంద్రప్రభుత్వ సహాయం కూడ అర్థించబడునని శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ అన్నారు.

"రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యమున రెండు ముఖ్యరేవు రేవులు (కాకినాడ, మచిలీపట్నం) కాక కళింగపట్నం, భీమునిపట్నం, నర్సాపూర్, వాడరేవు, కృష్ణపట్నం అను ఐదు చిన్న రేవులు నిర్వహింపబడుచున్నవి. ఈ రేవుల అభివృద్ధికై తీసుకోవాల్సిన చర్యలను గూర్చి మే 28 న విశాఖలో సమావేశమైన చిన్న రేవుల అభివృద్ధిబోర్డు చర్చించింది. మచిలీపట్టణం రేవులో పూడికతీయు పనులను చేపట్టాల్సిన అవసరముందని బోర్డు గుర్తించింది విజయవాడ - మచిలీపట్టణంల మధ్య బ్రాడ్ గేజి నిర్మాణం తర్వాత ప్రస్తుత మీటర్ గేజిని తొలగించగూడదని బోర్డు తీర్మానించింది. మచిలీపట్టణం రేవు అభివృద్ధికి మీటర్ గేజి వుండుట చాలా అవసరం" అని మంత్రి చెప్పారు

1959 జనవరిలో ప్రారంభించబడిన వాడరేవు అభివృద్ధికి గొప్ప అవకాశాలున్నాయని ముఖ్యంగా పొగాకు యెగుమతికి యిది వినియోగపడుతుందని మంత్రి చెప్పారు ఈ రేవు అభివృద్ధికై పరిశీలన జరుపుటకు కావలసిన పరికరాలకై ఆర్డర్ యీయబడిందని కూడ మంత్రి చెప్పారు.

కృష్ణపట్నంలో లైటుహౌసు

కృష్ణపట్నం రేవులో ఒక లైటు హౌసును నిర్మించుటకు భారత ప్రభుత్వం తలపెట్టిందని మంత్రి వెల్లడించారు. ఇందునిమిత్తం రు 10 లక్షలు కేటాయించబడినవట రేవు ప్రాముఖ్యమునుగూర్చి మాట్లాడుచు 1961-62లో దీనినుండి జపాన్‌కు 10 వేల టన్నుల ముడియినుము యెగుమతి చేయబడిందని మంత్రి తెలిపారు.

విశాఖలో మెరైన్ ఇంజనీరింగ్ కళాశాల

విశాఖపట్టణంలో మెరైన్ ఇంజనీరింగ్ కళాశాల నేర్పాటుచేయు అవకాశాలు ప్రస్తుతం పరిశీలింపబడుచున్నవని ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్సు మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడచట విలేఖరుల సమావేశంలో వెల్లడించారు ఈ విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునితో మంత్రి యీమధ్య సంప్రదింపులు గూడ జరిపారట. కళాశాల స్థాపనకై ఒక పథకాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు తయారు చేయుట కంగీకరించాడని. ఆయన తయారుచేయు పథకాన్ని తర్వాత మంత్రివర్గం పరిశీలిస్తాదని మంత్రి చెప్పారు.

శాసనమండలి ఎన్నికలకు కమ్యూనిస్టు అభ్యర్థులు

శ్రీ రామలింగాచారి, శ్రీ నీలం రామచంద్రయ్య పేర్లు నిర్ణయం

హైదరాబాద్, జూన్ 4

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర శాసనసభ నియోజకవర్గంనుండి శాసనమండలికి జరిగేఎన్నికల్లో కమ అభ్యర్థులుగా శ్రీ ఎ రామలింగాచారి, శ్రీ నీలం రామచంద్రయ్యలను నిలుపడానికి నిర్ణయించింది-

శ్రీ రామలింగాచారి శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి, శ్రీ రామచంద్రయ్య ప్రదేశ్ కౌన్సిల్ సభ్యుడు-

పన్నుల భారంపట్ల, రైల్వేరేట్ల హెచ్చింపుపట్ల ఆందోళనసూచకంగా జూన్ 24 న నిరసనదినం జరపాలని కూడ రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గం నిర్ణయించింది-

నేపాల్‌లోని కాంజిరూ శిఖరం ఆరోహణ

బ్రిటిష్ మహిళల పర్వతారోహకబృందం సఫలత

ఖాట్మండు, జూన్ 4

పశ్చిమ నేపాల్‌లోని హిమాలయ శిఖరాలలోని కాంజిరూను బ్రిటిష్ మహిళా పర్వతారోహకబృందం ఎక్కడంలో కృతకృత్యమైంది-

ఆరుగురు బ్రిటిష్ మహిళల బృందంలోని నల్గురు మహిళలు మరో నల్గురు షర్పాలు మే 14 మరియు 15 తేదీలలో ఈ శిఖరాన్ని ఎక్కారు- నేపాల్ విదేశాంగశాఖ కార్యాలయం ఈ సమాచారాన్ని విడుదల చేసింది-

కొత్తగా అక్షరాస్యులైన వారికి గ్రంథాలు

న్యూఢిల్లీ, జూన్ 4

కొత్తగా అక్షరాస్యులయినవారి గ్రంథాల విషయంలో కేంద్రవిద్యా మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న బహుమతుల పోటీకి గడువు తేది 1962 జూన్ 31. ఆ తేదిలోగా రచయితలు పత్రికురణకర్తలు గ్రంథాలను ప్రాంతీయ భాషలను పంపాలి. ఈపోటీని గురించి బహుమతులు, నిబంధనలు మొదలైన వివరాలకు ఈ క్రింది చిరునామాకు పోస్టుబిళ్ళ అంటించని 9×4 అంగుళముల సైజుకు తగ్గకుండా తమ చిరునామాలు బ్రాసినకవరు పంపాలి. స్పెషల్ ఆఫీసర్, లిటరేచర్ (ఎస్, డబ్ల్యు-ఇ) మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.

అధిష్ఠానవర్గం పెద్దలు నేటిసాయంత్రంలోగా తేల్చగలరని రేపేఎన్నిక జరుగుతుందని తెలిపిడి

ఎ.ఐ.సి.సి. పరిశీలనకై కాంగ్రెస్ కార్యవర్గంచే మూడుతీర్మానాలస్థిరీకరణ; దేశార్థిక పరిస్థితుల విచారణ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 4

ఎ.ఐ.సి.సి.సమావేశాలు రేపూ, ఎల్లుండి జరుగుతాయి నేడు కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై మూడు అధికారతీర్మానాల్ని సిద్ధంచేసింది. ఎల్లుండి కాంగ్రెసు నూతనాధ్యక్షుని ఎన్నిక జరుగవలసి ఉన్నప్పటికీ నేడు కూడా ఎవరిపేరూ నిర్ణయింపబడలేదు. కేరళ పాఠశాలల వివాదంగాని మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు కాని నేడు కాంగ్రెసు కార్యవర్గం చర్చించలేదు కూడా.

కాంగ్రెసు కార్యవర్గం నేడు ప్రధాని శ్రీ నెహ్రూ యింట నాల్గు గంటలసేపు సమావేశమైనప్పుడు నూతన కాంగ్రెసు అధ్యక్షుడెవరు కావాలన్న విషయం చర్చకు తీసుకోలేదని కార్యదర్శి సాదికలీ అన్నారు. హైకమాండు సీనియర్ సభ్యులు మాత్రం యీవిషయంమంతనాలుసాగిస్తున్నారనీ తుదినిర్ణయం రేపు సాయంత్రము ఎ. ఐ. సి. సి. సమావేశాలు ప్రారంభమయ్యే లోపున తీసుకోబడగలదనీ అనుకుంటున్నారు. ఎల్లుండి ఎన్నుకోబడగల కాంగ్రెసు అధ్యక్షుడు ఆ పదవిలో ఆరునెలలు మాత్రమే ఉంటాడు. శ్రీయుతులు భీమసేన్ సచార్, హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం, శ్రీ ఖండుభాయ్ దేశాయ్, శ్రీ అనంతరాయ్ మెహతా, శ్రీమతి ఇందిరాగాంధి మున్నగు అనేక పేర్లు ఊహించబడుతున్నాయి.

ఎ.ఐ.సి.సి. పరిశీలనకై కాంగ్రెసు కార్యవర్గం సిద్ధంచేసిన మూడు అధికార తీర్మానాల్లో ఒకటి గ్రామపంచాయతి ఎన్నికలకు రాజకీయ పార్టీల ప్రాతిపదికపై పోటీలు జరుగరాదన్న తీర్మానం కూడా ఉంది. జెనీవా నిరాయుధీకరణ చర్చలు ఫలోన్ముఖమౌతున్న పరిస్థితులపట్ల హర్షంప్రకటిస్తూ మరో తీర్మానము సిద్ధపరుచబడింది జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు ఆశయాల్ని దేశం బలపరిచినందుకు సంతృప్తిని వెల్లడిస్తూ మరో తీర్మానం సిద్ధమైంది.

ప్రభుత్వోద్యోగాలకు చెందిన దరఖాస్తు ఫారాల్లో కులప్రమేయం తొలగించాలనీ, పట్టణాల్లోని ఆస్తులపై కూడా పరిమితి విధించాలనీ, ఎన్నికలకు అభ్యర్థుల్ని ఎంపికచేసే విధానాల్ని గురించి మూడు అనధికార తీర్మానాలు కూడా కార్యవర్గం పరిశీలించింది.

దేశార్థిక పరిస్థితుల పరిశీలన

దేశంలో ఉండవలసినంతఆర్థికప్రగతి ఉండడంలేదనీ కాంగ్రెసు సామ్యవాద సమాజ స్థాపన నిర్ణయాలను అమలు పరచడంలో ప్రభుత్వ విధానాలు తగినంత స్థిరంగా ఉండడంలేదనీ వస్తున్న విమర్శలదృష్ట్యా దేశార్థిక పరిస్థితుల పరిశీలనకు కార్యవర్గం ఈదిగువ 7గురితో ఒక కమిటీని నియమించింది;

శ్రీయుతులు గుల్జారీలాల్ నందా (కన్వీనర్), యుఎన్ ఢేబర్, మురార్జీ దేశాయి, వి- కె- కృష్ణమీనన్, సి సుబ్రహ్మణ్యం, హరేకృష్ణ మెహతాబ్, సాదికలీ:

ఈ కమిటీ నివేదికపై వచ్చే ఎ.ఐ.సి.సి. సమావేశంలో పరిశీలించబడుతుంది.

ఈసారి ఒరిస్సాలో కాంగ్రెసు మహాసభలు

ఈసారి కాంగ్రెసు మహాసభలు ఒరిస్సాలో జనవరిలో జరపడానికి నేడు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. సమయం, స్థలం ఇంకా నిర్ధారింపబడలేదుగాని భువనేశ్వర్ లేదా పూరీలో ఈసారి కాంగ్రెసు సభలు జరుపవచ్చునుకుంటున్నారు-

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు

నేడు ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం కూడా జరిగి ఇద్దరు డిప్యూటీ లీడర్లను ముగ్గురు కార్యదర్శులను (ఇద్దరు లోకసభనుండి ఒకరు రాజ్యసభనుండి), కోశాధిపతిని 24 గురు కార్యవర్గసభ్యులను (16 గురు లోకసభనుండి, 8 మంది రాజ్యసభనుండి), ఎన్నుకోడానికి జూన్ 21 వ తేదిని నిర్ణయించింది. డిప్యూటీలీడర్లు మంత్రులే అయిఉండాలన్న నియమం లేదని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

పండిట్ పంత్ మృతినాటినుండి ఇంతవరకూ డిప్యూటీ లీడర్ స్థానాలు ఖాళీగానే ఉంచబడినాయి. డిప్యూటీ లీడర్ వాయకుని వారసుడు కాడనీ, నాయకుడు లేనప్పుడు ఆయన బాధ్యతల్ని నిర్వహించేవ్యక్తి కాడని కూడా లోగడనే నియమావళి సవరించబడింది

రాజ్‌కోట్ జిల్లాలో దోపిడి దొంగలు

రాజ్‌కోట్, జూన్ 4

రాజ్‌కోట్ జిల్లా జస్దాన్ తాలూకాలోని మొధున్ గ్రామంపై ఐదుగురు దోపిడి దొంగలు దాడిచేసి రు. 3500 విలువచేసే సామానును కొంత నగదును అపహరించారు. గ్రామస్థులను భయపెట్టడానికి దొంగలు గాలిలో కాల్పులు జరిపారట. వీరు దోపిడి జరుపడంలో ఇద్దరిని గాయపరచారు.

ప్రత్తిఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

జామ్‌నగర్, జూన్ 4

ఇక్కడికి 87 మైళ్ళ దూరములో గల ఖంభాలియాలో గిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదములో రెండున్నర లక్షల రూపాయల ప్రత్తి, ప్రత్తిగింజలు ధ్వంసమైనవి. ఈ ప్రమాదాన్ని ఎనమిదిగంటలలో కంట్రోలు చేయడమైంది.

లావోస్ రాకుమార త్రయ సమావేశాలు

జార్ పీఠభూమిలో గురువారంనుండి జరిగేట్లు సౌవన్నఫౌమా ఏర్పాటు

లువాంగ్ ప్రభాంగ్, జూన్ 4

మధ్యలావోస్‌లోని జార్ పీఠభూమిలో వచ్చేగురువారం నుండి లావోస్ రాకుమార త్రయ సమావేశాలను తాను ఏర్పాటు చేస్తున్నట్లు తటస్థవర్గనాయకుడు ప్రిన్స్ సౌవన్నఫౌమా నేడిక్కడ ప్రకటించాడు.

లావోస్‌లో తక్షణ యుద్ధవిరమణకు మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు ఆయన నేడుప్రకటనచేశాడు-లావోస్ రాజు సావంగ్ వతానాతో చర్చించి నేడు ప్రిన్స్ సౌవన్నఫౌమా తన ఖాంగ్ ఖే స్థావరం నుండి లువాంగ్ ప్రభాంగ్ వచ్చాడు.

ఐక్యరాజ్య సమితిలోని లావోస్ ప్రతినిధి సిసోక్ చంపానక్ న్యూయార్క్ వెళ్ళుతూ యీరాత్రి బాంకాక్‌లో ఆగగలదనికూడా భావించబడుతున్నది- తటస్థవర్గనైతికనాయకుడు జనరల్ కాంగ్‌లీవాయకత్వాన ఒక సైనిక ప్రతినిధివర్గం నేడు విమానములో మంగోలియాలోని ఉలాన్ బాటర్‌కు చేరుకున్నది-

ఖాంగ్ ఖేనుండి లువాంగ్ ప్రభాంగ్ వచ్చిన ప్రిన్స్‌సౌవన్నఫౌమాతెంట 40 కాంగ్లీదళాలకు చెందిన పాత్రాట్రూపర్లుకూడా వచ్చారు. విమానాశ్రయములో మాట్లాడుతూ సౌవన్నఫౌమా లావోస్‌లో శాంతిస్థాపింపబడిన తటస్థస్థితి పాడుకొనగలదన్న ఆశాభావం వెల్లడించాడు- లావోస్‌లో జూన్ 15లోగా మిశ్రమ ప్రభుత్వపుర్నాటు ప్రయత్నాలు ఫలించకపోతే తాను ప్యారిస్ వెళ్ళిపోయి ఇక లావోస్‌కు రాబోనని ఆ మునుపటి తన నిర్ణయాన్ని నేడాయన తిరిగి ప్రస్తావించాడు-

రష్యా నుండి విద్యుదుత్పాదక యంత్రాలు

కొంత ముందుగానే పొందేందుకై భారతదేశం యత్నిస్తున్నదని లోకసభలో శ్రీఅలగేశన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 4

భారత దేశానికి విద్యుచ్ఛక్తి ఉత్పాదక పరికరాలను త్వరగా సరఫరా చేయించేందుకై న్యూఢిల్లీలోని సోవియట్ రాయబార కార్యాలయ ఆర్థికసలహాదారు రష్యాకు వెళ్ళారనీ నీటిపారుదల విద్యుచ్ఛక్తి స్టేట్ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు లోకసభలో తెలియజేశారు.

మూడవ ప్రణాళికా కాలములో రష్యానుండి విద్యుదుత్పాదక యంత్రాల సరఫరాలో జాప్యం జరిగినచో విద్యుచ్ఛక్తి ఉత్పాదన టార్గెట్ తగ్గగలదాయని డాక్టర్ సింఘ్వీ, తదితరులు అడుగగా మంత్రి సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడే సూచనలున్నవని, అయినా సరఫరా చేయదలచిన పరికరాలను కొంత ముందే సరఫరాచేసేందుకై సంప్రదింపులు జరుగుచున్నవని, రష్యా యంత్రపరికరాలనుపీలైనంత త్వరలో పొందేందుకు అన్నివిధాల యత్నాలు జరుగుచున్నవని, రష్యా ప్రతినిధులు వారి ప్రభుత్వానికి నచ్చజెప్పుటకు వెళ్ళినందున సరఫరా త్వరగానే జరుగగలదని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

రష్యాయంత్ర పరికరాల సరఫరాలో జాప్యంచేసిన టార్గెట్ కన్నా యెంత ఉత్పత్తి తగ్గుతుందని ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు సంప్రదింపులపై ఆ విషయమాధారపడి యుందని శ్రీ అలగేశన్ తెలిపారు ప్రస్తుత సూచనల ప్రకారం 5వ మెగావాట్ల శక్తిగల 18 యూనిట్లకుగాను రెండు లేక మూడు యూనిట్లను సరఫరాచేసినచో 4 వ ప్రణాళిక మొదటి సంవత్సరం వరకు ఫరవాలేదని, యంత్రపరికరాల జాప్యంవల్ల నింగ్రౌలి (ఉత్తరప్రదేశ్) పథ్‌రాటు (బిహార్) ప్రాజెక్టులకు నష్టం కలుగుతుందని మంత్రిఅన్నారు.

విద్యుదుత్పాదక యంత్రాలను ఇతరభాగాలూడా పొందేందుకై ప్రభుత్వం ప్రయత్నించుచున్నదనీ, అయినా విదేశీ మారకద్రవ్యం కొరతయుందనీ విదేశీ మారకద్రవ్యం ఋణరూపంలో తప్ప లభ్యమయ్యేట్లు లేదనీ, రష్యా సరఫరాచేయు జనరేటర్లు రూబెల్ ఋణం, భారత-రష్యా వాణిజ్య ఒడంబడికక్రింద లభిస్తాయని శ్రీఅలగేశన్ అన్నారు.

18 వైద్యకళాశాలల విస్తరణ సంకల్పం

మూడవ ప్రణాళికాంతానికి ఏర్పడే డాక్టర్ల కొరత నివారణకై కృషి

న్యూఢిల్లీ, జూన్ 4

మూడవ ప్రణాళికాంతానికి పెరిగే డాక్టర్ల కొరత నివారణకై మన దేశంలోని పద్దెనిమిది వైద్యకళాశాలను విస్తరించడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని నేడు లోకసభలో ఆరోగ్యశాఖ ఉపమంత్రి డి.ఎన్ రాజు తెలిపారు.

ఆరువేల జనాభాకు ఒక డాక్టరు చొప్పున మూడవ ప్రణాళికాంతానికి మన దేశానికి 98వేల డాక్టర్లు అవసరమని కాని అప్పటివరకు 87వేల డాక్టర్లు మాత్రమే ఈ వృత్తిలో ఉండగలరని అంచనా వేయబడిందని శ్రీ రాజు చెప్పారు.

ఈ సందర్భంలో వేయబడిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ పట్టణ ప్రాంతాలకన్నా గ్రామాలలోడాక్టర్ల కొరత అధికంగా ఉన్నదన్నారు. అందువల్ల డాక్టర్లు గ్రామాలకు వెళ్ళడానికై వేతనాలలో హెచ్చింపు ప్రయాణ మరియు పిల్లలకు విద్యా సౌకర్యాలు ప్రమోషన్ కై గ్రామాలలో చేసిన సేవ లెక్కింపులాంటి ప్రోత్సాహక చర్యలు తలపెట్టబడినవన్నారు. రిటైరయిన డాక్టర్లకు గూడా గ్రామాలకు వెళ్ళడానికి ప్రోత్సాహం ఇవ్వబడుతుంది.

రాజ్యసభకు 27 న ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిగా డా॥ బూర్గుల

హైదరాబాద్, జూన్ 4

డా॥ తెజావత్ గోపాలరెడ్డి రాజీనామావల్ల రాజ్యసభలో ఏర్పడిన ఖాళీని భర్తీచేయడానికై జూన్ 27 న రాష్ట్ర శాసనసభ్యులు ఎన్నికలో పాల్గొంటారు. నామినేషన్లకై జూన్ 11 ఆఖరుతేది, ఉపసంహరణలకు గడువు జూన్ 18.

ఈ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా మాజీ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావును ఎ.ఐ.సి.సి. నిర్ణయించింది.

సైనిక విద్యాదళ వార్షికోత్సవం

సికింద్రాబాదు కేంద్రంలో

సికింద్రాబాదు, జూన్ 4

సికింద్రాబాదు కేంద్రానికి చెందిన సైనిక విద్యాదళపు 5వ వార్షికోత్సవము యీనెల 1న బొలారంలోని ఇ.యం.యి. ఆరుబయలురంగస్థలంలో జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన 8వేల మందిలో కేంద్ర సీనియర్ అధికారులు జూనియర్ కమీషన్ అధికారులు వారి కుటుంబ సభ్యులు బంధువులుకలరు. ఈ సందర్భంలో భరత నాట్య ప్రదర్శనం, యేకాంకిక, హిందీలో హాస్య ప్రదర్శనం కవాలీ, కవిసమ్మేళనం మొదలైనవి నిర్వహించబడినవి- పంజాబీ జానపద నృత్యము యేక పాత్రాభినయం మొదలైనవి కూడా జరిగాయి.

మేజర్ శ్రీజి-ఎన్ సుదర్శనాచారి అతిథులకు ఆహూతులకు స్వాగతం చెప్పారు- ఇ- యం- ఇ- స్కూలు కమాండెంట్ శ్రీ ఎన్ సేన్ గుప్త వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించారు-

కాశ్మీర్‌పై భారత సార్వభౌమ అధికారానికే చైనా సవాలు

ఉత్తర సరిహద్దుల విషయంలో ఇండియా సామ్రాజ్య వాదతత్వం చూపుతున్నదని ఆరోపణ

పెకింగ్, జూన్ 4

ఉత్తర సరిహద్దుల విషయములో భారతదేశం కేవలము సామ్రాజ్యవాదతత్వాన్ని చూపుతున్నట్లు చైనా ప్రభుత్వం మే 31 న అందజేసిన ఒకపత్రంలో ఆరోపించింది. పాకిస్థాన్‌తో సరిహద్దు ఎల్లల నిర్ణయానికి చైనా పూనుకుంటున్నందుకు ఇండియా అందజేసిన ఆక్షేపణ అక్రమమైనదిగా పేర్కొంటూ ఈ పత్రము ద్వారా ఆ ఆక్షేపణను చైనాప్రభుత్వం తోసిపుచ్చింది కూడా. ఇంతేకాక కాశ్మీర్‌పై భారత సార్వభౌమాధికారాన్ని చైనా ప్రభుత్వం సవాలుచేసింది.

చైనా ప్రభుత్వం కాశ్మీర్‌పై భారత దేశానికి సార్వభౌమాధికారం ఉన్నట్లు గుర్తించడంలేదు కాబట్టి పాకిస్థాన్‌తో సరిహద్దు ఎల్లల నిర్ణయాన్ని గురించిన ప్రయత్నానికి ఇండియా పంపిన ఆక్షేపణను తిరస్కరించినట్లు స్పష్టపరుపబడింది.

ఈపత్రం మే 31 న పెకింగులోని భారత రాయబార కార్యాలయానికి పంపబడి నేడు విడుదల చేయబడింది కాశ్మీర్‌పై భారత సార్వభౌమాధికారాన్ని చైనా పరిగణించిఉన్నట్లు ఇండియా తన పత్రంలో పేర్కొనడం కేవలం ఆపార్థకల్పనమనీ తమ నిర్ణయాల్ని ఇతరులకు అంటకట్టే ప్రయత్నమనీ చైనా పేర్కొన్నది కాగా చైనాలోని సిక్కియాంగ్ రాష్ట్రానికి పాకిస్థాన్ రక్షణలోఉన్న ప్రాంతానికి కలిసిన సరిహద్దు కొన్ని వందల కిలోమీటర్లదూరం ఉన్నదనీ, అది ఇంతవరకు నిర్ణయింపబడలేదనీ చైనావాదిస్తున్నది.

చైనా-పాకిస్థాన్ సరిహద్దు ఎల్లల నిర్ణయానికి కాశ్మీర్ యాజమాన్యానికి ఏమీ సంబంధంలేదనీ, కాశ్మీర్ యాజమాన్యాన్ని గూర్చి చైనా ఎప్పుడూ తటస్థంగానే ఉందనీ చైనా పంపిన పత్రంలోఉంది. సరిహద్దులాధారంగా చైనా-పాకిస్థాన్‌లమధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ఇండియా చూస్తున్నదని కూడా ఆరోపించబడినది.

ఇది 20 వ శతాబ్దమనీ, సామ్రాజ్యవాద యుగంకాదనీ ఇండియా గుర్తించాలనీ కూడా చైనాపత్రంలో ప్రస్తావించబడింది. అంతర్జాతీయ వ్యవహారాలలో ఏరాజ్యంగాని ఈసామ్రాజ్యవాదతత్వం ప్రదర్శిస్తే తలను గోడకు మోదుకొంటున్నట్లే అవుతుందని చైనా పేర్కొన్నది.

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘకార్యవర్గం సమావేశ మైన్యాయమూర్తిగా నియమింపబడిన శ్రీగోపాలరావు ఎక్బోటే రాజీనామాను ఆమోదించి ఆయనస్థానే అధ్యక్షుడుగా ప్లానింగ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

ఢిల్లీకి శ్రీ సంజీవయ్య పయనం

మంత్రివర్గంలో చేరే విషయమై మౌనం

హైదరాబాద్, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి (శ్రీ) డి- సంజీవయ్య ఎ-ఐ-సి-సి-సమావేశాల్లో పాల్గొనే నిమిత్తం నేడు ఢిల్లీకి విమానంలో వెళ్ళారు- ఆయన ఢిల్లీలో కేంద్రహోంమంత్రి శ్రీలాల్ బహాదర్ శాస్త్రి, రవాణావ్యవహారాల మంత్రి శ్రీ జగజీవనరాం, కాంగ్రెసు హైకమాండు పెద్దలను కలవగలరని తెలుస్తున్నది-

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో శ్రీ సంజీవయ్య చేరడానికి అంగీకరించారని 11 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారనీ కూడా అనుకుంటున్న విషయం పాఠకులెరిగినదే- ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శుక్రవారంనాడుఢిల్లీ వెళ్ళేముందు శ్రీ సంజీవయ్యతో చర్చించి ఉన్నారు-

పి- టి- ఐ- విలేఖరి శ్రీ సంజీవయ్యను ప్రశ్నించగా ఆయన మంత్రివర్గంలో చేరే విషయమై ప్రస్తుతం ఏమీ చెప్పదలుచుకోలేదని జవాబిచ్చారు.

పోలింగ్ బూత్ వద్ద పోలీసు కాల్పులు

ఘర్షణ పడుతున్న ఇరువర్గాల చెదరకొట్టడంలో ఇరువురి మృతి

మాంఘీర్, జూన్ 4

మైదారియాపూర్ పోలింగ్ బూత్ వద్ద ఘర్షణపడుతున్న రెండువర్గాల ప్రజల చెదరగొట్టడానికి పోలీసులు కాల్పుల జరుపగా ఇద్దరు చనిపోయారు. వీరిలో ఒకరు వెంటనే మరణించగా రెండవ వ్యక్తి ఆస్పత్రిలో అసువుల బాల్చాడు.

ఈ దొమ్మిలో ఆరుగురు పోలీసులు గూడా గాయపడినారు.

మాంఘీర్ అసెంబ్లీ నియోజకవర్గంనుండి జరుగుతున్న ఉపఎన్నికలో ఈ పోలింగ్ బూత్‌లో ఓట్లుపోయబడుతుండగా ఈ సంఘటన జరిగింది.

బ్లాక్ మార్కెట్‌లో సిమెంటు అమ్మకం

నిజామాబాదులో

(మా. వి.)

నిజామాబాదు, జూన్ 4

నిజామాబాదు పట్టణములో దిన దినము సిమెంటు బ్లాక్‌మార్కెట్ అభివృద్ధిచెందుతున్నది. సిమెంటులో సల్లటి మన్నుమకలిత్రిచేయుచుబజార్లోసిమెంటు అమ్మబడుచున్నదని తెలుస్తుంది.

బ్లాక్‌మార్కెటు విషయం పత్రికలలో వార్తలు చాలసార్లు వచ్చినవి. దాని ప్రభుత్వం తగుచర్య తీసుకొనక పోవడము విచిత్రముగా ఉన్నదని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ గజానందు, తి పోశెట్టలు మావిలేఖరితో అన్నారు

నిజామాబాదు పట్టణములో దిన దినము అభివృద్ధిస్టాట్ పెరుగుచున్నది. మేన్‌రోడ్లయందు ఉదయము సాయంత్రము జనమురద్ది పెరుగుచునేఉన్నది. పోలీసువాళ్లుమేన్ రోడ్లయందు, స్కూళ్ళ ముందు చిన్న చిన బట్టి దుకాణములు ఉండకుండా చూడవలయుననీ ట్రాఫిక్ పోలీసులను కూడ ఏర్పాటు చేయవలయుననీ పట్టణపౌరులు కోరుతూ ఉన్నారు.

బీడీ కార్మికుల కష్టాలు

నిజామాబాదులోనున్న తారా సాహెబ్ బీడీ ఫ్యాక్టరీలో పనిచేయుచున్న పనివాళ్ళకు 1960-61 లోనను ఇవ్వవలెనని పెట్టుకొన్న దరఖాస్తును ప్రభుత్వము ఇండస్ట్రియల్ కోర్టుకు పంపినట్లు తెలుస్తుంది కార్మికులు తమ హక్కును కోరగా ఫ్యాక్టరీ యజమానులు కష్టపెట్టుచు మహారాష్ట్రికుస్థానికంవాళ్ళను బదిలీలుచేస్తూ ఉన్నారని, ప్రభుత్వము త్వరలో చర్యతీసుకొనవలయునని నిజామాబాదు బీడీ మజ్‌దూర్ సంఘకార్యదర్శి శ్రీ సీతారాం కోరుచున్నారు.

బోధన్ తాలూకా రైతు సంఘాలు

బోధన్ తాలూకా రైతు సంఘ సమావేశములు ఈ నెల శివశేదీ నవ్విపేట, 4న బోధన్, 5నబాన్స్‌వాడలో జరుగును. ఇట్టిసమావేశములో రైతులు ఎదుర్కొను సమస్యల గురించి చర్య జరుపగలరని తెల్సినది. శ్రీ వై. వి. కృష్ణారావు కూడ హాజరవుతున్నారు.

ఐ.యం.ఏ. నిజామాబాదు

ఈనెల 26 వతేదీఎల్లారెడ్డిలోనున్న పోచారంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాదు శాఖ జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ గులాం నభి అధ్యక్షతన సమావేశమయినది

డాక్టర్లుయస్. వెంకటరావు,రజాక్ శ్రీధర్, అచ్యుతరాయణ, సుబ్బారావులు వైద్యనిపుణత గురించిఉపన్యసించారు. ఎల్లారెడ్డిడాక్టర్లు రేణుపూర్ కర్ విందు ఏర్పాటుచేశారు.

.....

నకిలీ పట్టువస్త్రాలు

బొంబాయి, జూన్ 4

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంక్రిందఇప్పుడు అమలులోవున్న ఎగుమతి పోత్సాహక పథకాలన్నీ అవినవరించబడి, సవరించబడిన పథకాలు యథాక్రమము ప్రకటితమయ్యే వరకూ అమలులో వుంటాయని కేంద్రఅంతర్జాతీయ వ్యాపార శాఖా మంత్రి ప్రకటించారని భారత ప్రభుత్వ జవుళిశాఖకమిషనరు కార్యాలయం ఒకపత్రికా ప్రకటనలో తెలియచేసింది.

నకిలీపట్టు వస్త్రాలఎగుమతిపోత్సాహక పథకానికి కూడా ఈ నిర్ణయము వర్తిస్తుందనీ, యిది వరకు ప్రకటించినట్లు యీ పథకం జూన్ 8 న రద్దు కాదనీ, సవరించబడేవరకు అది అమలులో వుంటుందనీ కూడా ఆ ప్రకటనలో వుంది.

.....

కుటుంబ నియంత్రణ కార్యక్రమం

మహారాష్ట్రకు బహుమతి

న్యూఢిల్లీ, జూన్ 4

కుటుంబ నియంత్రణ కార్యక్రమ నిర్వహణలో అగ్రస్థానము వహించే రాష్ట్రాలకు ఇచ్చేప్రభుత్వ బహుమతిని 1960లో మహారాష్ట్ర గెలుచుకొన్నది. కుటుంబ నియంత్రణ కేంద్రాలు స్థానిక సంస్థలలో పనిచేసే నిబ్బందికి యిచ్చే బహుమతులు సవివరమైన సమాచార లోపంవల్ల యివ్వలేదు. కుటుంబ నియంత్రణ పథకంనిర్వహించేసిబ్బందిని ప్రోత్సహించడానికి ఈ బహుమతుల పథకం అమలు జరుపుతున్నారు. బహుమతులు మూడు రకాలు. మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి (రోలింగు, శామ్రిపాత్రి.) 1. మూడు ఉత్తమ నగర చికిత్సా కేంద్రాలు, 2. మూడుగ్రామచికిత్సా కేంద్రాలు, 3. నగర చికిత్సా కేంద్రాలున్న ప్రాంతాలు తాలూకు స్థానిక సంస్థలు 4. గ్రామ ప్రాంతాలలోని స్థానిక సంస్థలు. 5. యూనిటులో పనిచేసే పర్యవేక్షకులకు యోగ్య తాపత్రం 3. నగర ప్రాంతాలలోని గ్రామప్రాంతాలలోని చికిత్సా కేంద్రాలకు బహుమతులు ఇస్తారు. ఉత్తమ కృషిని నిర్వహించిన ప్రతిరాష్ట్రానికి కూడాబహుమతి ఏర్పాటు ఉన్నది.

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ తదియ
సా 4-34 వున తె 4-32
సా వ 4-6 మొ॥ 6-45 వరకు
(శాలివాహన శకము: 15-8-1884)
5-6-1962 మంగళ వారము

" ఇట్టి జనని వధించుట
యెల్లభంగి, నధిక
పాపయో రాశి
యందు ముంచు దిని
నె ఱుఁగండె పసుల
వాఁడైన వధకు,
నేల తెంపు వాటిలుఁ
జేతు లెట్టులాడు. "

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

5 జూన్ 1962

మంగళ వారము

ఎవరెస్టు పై మరొక విజయం

సంపూర్ణముగా కాకపోయినా దాదాపుగా మరొక పర్యాయము ఎవరెస్టు శిఖరం మానవుడి ధైర్య సాహసాలకు తలవొగ్గినదనియే భావించవచ్చును. ద్వితీయ భారతీయ పర్వతారోహణ దళం ఎవరెస్టు శిఖరారోహణలో అద్వితీయమైన స్థయిర్యాన్ని, శక్తియుక్తులను ప్రదర్శించినది. ఈ రెండవ దళములో అత్యధికులు మన రక్షణ బలాలకు చెందినవారు. ఒక విధముగా యీ దళాన్ని రక్షణ బలాల దళంగానే పేర్కొనవచ్చును. మహోన్నతమైన హిమాలయ శిఖరాన్ని అవనతం చేయడానికి భారతీయ ద్వితీయ దళం కావించిన సాహస కృత్యాల వివరాలు యిప్పుడిప్పుడే ప్రపంచానికి ప్రతికాముఖంగా తెలియవస్తున్నవి. హిమాలయారోహణలో యీ దళం చూపిన తెగువ, దీక్ష, పట్టుదల, ఓరిమి, సహనము ఉపిరాడనంత ఉద్వేగాన్ని కలిగిస్తున్నవి. సంపూర్ణమైన విజయము కలిగితేనేమి, కలుగకపోతేనేమి యీ దళం నిజంగా అత్యంత అభినందనీయమైనది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీజవహర్లాల్, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రభృతులతోపాటు అసంఖ్యాకులైన భారతీయులు, ప్రపంచం నలుమూలల నుండి భారతీయేతరులు యీ దళంలోని సభ్యులను అభినందించకుండా ఉండలేరు. మేజర్ జాన్‌డయాస్ నాయకత్వము వహించిన ద్వితీయ పర్వతారోహక బృందానికి మా హృదయపూర్వకమైన ప్రశంసలను, అభినందనలను అందజేయుచున్నాము.

రెండు సంవత్సరాల క్రిందట మొదటి భారతీయ దళం ఎవరెస్టును అధిగమించడానికి పూనుకొన్నది. కాని యీ ప్రయత్నం సఫలం కాలేదు. తిరిగి యీ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో రెండవ భారతీయ పర్వతారోహక బృందం ఎవరెస్టుపై జైత్రయాత్రకు బయలుదేరినది. మే నెల 30వ తేదీ నాటితో యీ జైత్ర యాత్ర సమాప్తమయినదని చెప్పవచ్చును. 28 వేల 6 నూర్ల అడుగుల ఎత్తు వరకు వెళ్ళగలిగిన యీ సాహసికులు వాతావరణం అనుకూలించని కారణాన వెనుకకు మరలవలసి వచ్చిన ది. ఇంకా ఆరోహించకుండ మిగిలియున్నది నాలుగు వందల అడుగుల యెత్తుమాత్రమే; ఇది మిక్కిలి స్వల్పమైనది. ఈ పర్వతారోహకులు చూసిన మనోనిబ్బరాన్ని చూసినప్పుడు మిగిలిపోయిన నాలుగునూర్ల అడుగులు వారికొక లెక్కా అనిపించక మానదు.

గడచిన నలభై సంవత్సరాలలో పన్నెండుమారు లయినా ఎవరెస్టును అతిక్రమించుటకు ప్రయత్నాలుజరిగినవి. 1953లో కల్నల్ హంట్ నాయకత్వములో టెన్సింగ్ నార్కే, హిల్లరీ లు ఎవరెస్టును పూర్తిగా లొంగదీసుకున్నారు. అయినా మేజర్ డయాస్ నాయకత్వములో రెండవ భారతీయ దళం ఎవరెస్టుపై జరిపిన దాడిలో కావించిన అద్భుత కృత్యాలు, అపూర్వ సాహసాలు సాటిలేనివి. మరి యేబృందంవారు యిట్టి సాహసాలను చేసినట్టు చరిత్ర పుటలు తెలుపులేదు' హిమాలయాలలో, రక్త ప్రసారాన్ని ఆపివేసి శరీరాన్ని గడ్డలు కట్టించే మంచు గడ్డలలో, ఎవరెస్టు శిఖరంపై 28 వేల అడుగుల ప్రాంతమున వరుసగా మూడు రాత్రులు! ఇది ఊహాతీతమైన సాహసము; మానవాతీతమైన చొరవ. అమ్లజని పరికరాలు న్నా శ్వాస పీల్చుకొనవీలుకాదట! ఆహార పానీయాలను గురించి ఆలోచించనే లేమట! అసలు బతుకే సాధ్యము గాదట! అంటే మృత్యుగహ్వారంలోనే యీ పర్వతారోహకులు మూడు శీతల రాత్రులు ఆతిథ్యము స్వీకరించారన్నమాట. విజయానికి యింతకంటె మించిన కొలతబద్ధ యేమిటి? నిజంగానే యీ బృందం ఎవరెస్టుపై విజయం సాధించినది. తేనుంగా తిరిగి వస్తున్న యీ బృందానికి మా హార్దిక స్వాగతం.

—

అమూల్యమగు పురాతన శిల్పసంపద

న్యూఢిల్లీ, జూన్ 4

నల్లసముద్రతీరాన, పురాతనగ్రీక్ నగరం టామిస్ ఉంటినచోట, రుమేనియా రేవు పట్టణం కాన్‌స్టాంటా దగ్గర, పురావస్తు శాస్త్రజ్ఞులు కొద్ది రోజులక్రితం, అతిముఖ్యమయిన 24 రోమన్ శిల్ప నిధులను కనుక్కొన్నారు. ఇవి రెండో, మూడో శతాబ్దాల వాటివి.

రుమేనియా అకాడమీ పురావస్తు సంస్థ డైరెక్టర్ ఎమిల్ కండురీచి రుమేనియా వార్తా సంస్థ విలేఖరితో మాట్లాడుతూ ఇలా చెప్పారు:

ఈ శిల్పాలు, యూరప్‌లో కనిపెట్టిన ఇటువంటి వాటిలో అతిముఖ్యమయినవి. నాలుగోశతాబ్ది చారిత్రక విషయాలదృష్ట్యా అత్యంత ప్రాముఖ్యంగలవి

ముఖ్యమైన చలవరాతి విగ్రహం "ఫార్చునా" దేవతది. తలకుకిరీటం, చేతాదంతం పాదాలదగ్గర నల్లసముద్ర దేవత "పాండిస్".

వీటిలో ఇంకా ఉన్నవి. 'హెకెట్' దేవత తాలూకు 5 విగ్రహాలూ, కుడ్యాలూ, బహుశా "ఐసిస్" దేవత తాలూకు విగ్రహం, ఇంకా అనేక కుడ్యాలూ, సర్పం నిలువగా చుట్టుకున్న చలవరాతి విగ్రహం మొదలయినవి.

ఇవన్నీ సుమారు సంబంధమైనశిల్పాలు. ఇవి చెక్కిన శతాబ్దం తర్వాత పాతిపెట్టినట్టు సూచనలున్నాయి. కొన్ని శిల్పాలుండాలు అతి సున్నితమైన పనితనం గలవి.

వివిధ మతస్థుల మధ్య కొట్లాటల సందర్భంలో వీటిని కొంత పాడుచేసి ఉండొచ్చు.

మూడేళ్ల క్రిందట కాన్‌స్టాంటాలా కనుగొన్న మొజెయిక్ కళా ఖండం కూడా ఆ శతాబ్దిదే అనాటి చరిత్రలో ఒక అధ్యాయానికి ఇవన్నీ ఎంతో దోహదకరమవుతున్నాయి.

ఇంకా తవ్వకాలలో మరికొన్ని నిధులు దొరకొచ్చు. అధికారులు సహాయపడుతున్నారు- దొరికినవన్నీ కాన్‌స్టాంటా ప్రాంతీయ మ్యూజియంలో ప్రదర్శిస్తారు.

వికారాబాద్ సమితి గ్రామాలలో వైద్యసౌకర్యాలకొరత

డాక్టర్లు లేని ఆస్పత్రులు, మూడునెలలకైనా చాలని మందులు

(స్వ. వి.)

హైదరాబాద్, జూన్ 4

వికారాబాద్ పట్టణంలోను ఈతాలూకా గ్రామాలలోను పలుచోట్ల వైద్య సౌకర్యాల పరిస్థితి కడు శోచనీయముగా ఉన్నది. ఈ పట్టణం తాలూకా కేంద్రమై విద్యుత్ సౌకర్యాన్ని కలిగి ఉన్నా ఇంతవరకు స్థానిక సివిల్ ఆస్పత్రికి విద్యుచ్ఛక్తి సౌకర్యములేదు. తాలూకా ప్రజల వైద్య అవసరాల తీర్చడానికి ఉద్దేశింపబడిన ఈ ఆస్పత్రిలో సర్జికల్ వార్డు ఉన్నా విద్యుచ్ఛక్తి సౌకర్యము ఆస్పత్రికి లేనికారణాన అది ప్రజలకు నిరుపయోగంగా ఉన్నది. ఈ ఆస్పత్రికి ప్రభుత్వము సరఫరా చేసేమందులు మూడు నెలలకైనా సరిపోవు. ప్రభుత్వము ఆస్పత్రుల నిర్వహణకై నియోగించే డాక్టర్లు ఇతర సిబ్బందిపైచేసేఖర్చులో 25 శాతముకన్నా ఎక్కువ పౌషధాల సరఫరాకై వినియోగించడములేనందున మన ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి ప్రభుత్వము ప్రజలకు కల్పించే వైద్య సదుపాయాలు చేసునుకంటె మేస్తున్న విధముగా ఉన్నాయి.

అనంతగిరి శానిటోరియం

వికారాబాద్ పట్టణానికి 2 మైళ్ళ దూరములో అనంతగిరి కొండపైగల ప్రభుత్వ టి. బి. శానిటోరియములో గూడా వైద్యసౌకర్య పరిస్థితి అధ్వాన్నముగా ఉన్నది. ఈ శానిటోరియములో ఉండవలసిన 9 మంది డాక్టర్లలో కొన్ని నెలలనుండి ఇద్దరే డాక్టర్లు ఒక రేడియాలజిస్టుఉన్నారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లకు ప్రభుత్వం తగు ప్రోత్సాహాన్ని (ఇన్సెంటివ్) ఇవ్వనందున పోస్టు చేయబడిన డాక్టర్లు వక్రమార్గాల అనుసరించి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడమో లేక ఉద్యోగాలవదలుకొని ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోవడమో జరుగుతున్నది. ఈ శానిటోరియములో పనిచేసే డాక్టర్లకు ఉచిత క్వార్టర్లు మాత్రము ఇవ్వబడుతాయి. శానిటోరియములు సహజముగా పట్టణాలకు జనావాసానికి దూరముగా ఉంటవి కావున అక్కడ జీవితావసర వస్తువులు అధిక ధరలకు దొరకడమేకాక పిల్లల ఉన్నత విద్యా సౌకర్యాలకుగూడా ఇతర స్థలాలపై ఆధారపడవలసి ఉంటుంది. టి బి. లాంటి ఆస్పత్రులలో పనిచేయడానికి ఈవ్యాధి అంటురోగమైనందున యే డాక్టర్లు లేక నర్సులు వేరేగత్యంతరం లేకపోతేతప్ప ముందుకురారు ఈశానిటోరియమునకు వికారాబాద్ పట్టణానికి మధ్యగల బస్సుల సౌకర్యము కొన్నిపరిమితమైన వేళ్ళలో ఉంటుంది కావున పట్టణములో కావురం ఉంటూ శానిటోరియంకు రావాలన్నా ప్రయివేటు ప్రాక్టీసు చేసుకోవాలన్నా వీలుండదు.

ఈ శానిటోరియములో రెండు సంవత్సరాల క్రితము కట్టబడి ఒక సంవత్సరము క్రితము మంత్రిచే ప్రారంభోత్సవము చేయబడిన ఒకవార్డు శానిటరీ ఫిట్టింగ్స్ (పారిశుద్ధ్యసౌకర్యాలు) కల్పించబడనందున ఇంకా ఉపయోగములోకి తేబడలేదు. ఇది నలుబది పడకలది. నలుబది పడకలంటే కనీసము నలుబదిమంది రోగుల చొప్పున కొన్ని వందలమందికి ఈవార్డును తెరవడము వల్ల ప్రాణదానము జరిగేది. దాదాపు ఒక బదువందల రూపాయల ఖర్చు కొరకు ఈవార్డు మూతబడి ఉండడం మన ప్రభుత్వ శాఖలలో కాన్పించే రెడ్‌టేపిజానికి మరొక తాజానిదర్శనము

ధారూర్‌లోని ఆస్పత్రి

వికారాబాద్ బ్లాక్‌లోని ముఖ్య గ్రామము ధారూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో గత ఆరు నెలలనుండి డాక్టరులేదు. ఈగ్రామానికి దాదాపు 20 మైళ్ళ దూరములోగల పూడూర్ ఆరోగ్య కేంద్రమునుండి డాక్టరు పదిపన్నెండు రోజుల కొకమారు వచ్చి రోగులను చూచి వెళ్లుతుంటాడట. ధారూర్ ఆస్పత్రి నిబ్బందిపై జరిగే వ్యయము సాలీనా పన్నెండు వేలయితే ఈ ఆస్పత్రికి సరఫరా అయే మందులుసాలీనారు.3వేలవిమాత్రమే. ఏ ప్రభుత్వ ఆస్పత్రికైనా సరఫరా అయ్యేమందులలో చాలా భాగము మీద రోగులకు అందుబాటులోకి రాకుండా మధ్యలో మాయమవుతుంటాయి. ఇక్కడ డాక్టరు లేనందున కంపౌండరే ఇంజక్షన్లు ఇవ్వడము స్వతంత్రంగా రోగులకు చికిత్స చేయడము జరుగుతున్నది. కంపౌండర్లే రోగాలని యించడము చికిత్స చేయడము వాళ్ళే ఇంజక్షన్ల ఇవ్వడము మన అధికార వికేంద్రీకరణ మాత్రానికి అనుగుణముగానే ఉన్నదని అనడము అతిశయోక్తి కాదు. ఇంకా కొన్నాళ్ళకు రోగులే తమ రోగాలకు మందుల నిర్ణయించుకొని ప్రభుత్వ దవాఖానాలనుండి పొందే రోజులు రాగలవేమో?

.....

గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ

ఎన్నికల అవకతవకలు

రావెల, జూన్ 4

గుంటూరుతాలూకా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ చుండూరి అప్పారావు యిలా వ్రాస్తున్నారు:

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ శాసనము 1930 సం. లో యేర్పడినది ఈ శాసనమునకునిబంధనలు 1961 సం॥లో యేర్పడినవి. కాని యింతవరకు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీలకు కొత్త శాసనం ప్రకారం కమిటీలు యేర్పడి యుండలేదు. కమిటీలు యేర్పడని వానిలో గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ ఒకటి.

ఇటీవల గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీకి జిల్లాలోని కొన్ని రెవెన్యూ డివిజన్‌ల పబ్లిక్ లైబ్రరీల తరఫున ప్రతినిధులు ఎన్నుకొన బడిరి. ఈ ఎన్నికలలో పంచాయతీ, జిల్లాపరిషత్, మునిసిపాలిటీ, సహకార సంఘము, రిజిష్టరు కాబడిన యితర ప్రైవేటు లైబ్రరీల పాలకవర్గ సభ్యులు పాల్గొనినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సభ్యులకు పంపిన ఎన్నిక నోటీసులో వివరించబడినది కాని యెన్నిక నోటీసులో ఉదహరించిన ప్రకారము అందరకు యెన్నిక నోటీసులు పంపియుండలేదు.

రిజిష్టరు కాబడిన ప్రైవేటు గ్రంథాలయములు యీ యెన్నికలలో పాల్గొన వలయునని ప్రభుత్వ సహాయము పొందియుండవలయునని గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ కార్యదర్శి నుండి తెలియ జేయబడుచున్నది.

గాబట్టి యీ ఎన్నికల అవకతవకల గురించి రాష్ట్రప్రభుత్వ పబ్లిక్ లైబ్రరీల డైరెక్టరు వెంటనే చర్య తీసికొన వలసినదిగా కోరుచున్నాను

—...

రైతులచే ట్రాక్టర్ల వినియోగం

ప్రభుత్వం తక్కావి ఋణాలు, తదితర సౌకర్యాలు మాత్రం కల్పిస్తున్నదట

న్యూఢిల్లీ, జూన్ 4

రైతులు ట్రాక్టర్లను వినియోగించేందుకు ప్రభుత్వాలు గొప్ప ప్రయత్న మేమీ చేయుటలేదని కాని సాధారణంగా వ్యవసాయోత్పత్తిని పెంచేందుకై కొన్ని సౌకర్యాలు ఒనగూర్చ బడ్డాయని నేడు లోకసభలో ఆహార, వ్యవసాయ స్టేట్ మంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ తెలిపారు.

వ్యవసాయ పనులకు వినియోగించు ట్రాక్టర్లపై కష్టమ్స్, ఎక్సైజుపన్నుల మినహాయింపు, ట్రాక్టర్లు ఇతరవ్యవసాయ యంత్రాలు కొనుటకు తక్కావి ఋణాలు, అమ్మకం పన్ను మినహాయింపు మొదలైనసౌకర్యాలుకల్పించబడుచున్నట్లు శ్రీ భగత్ ఝాఆజాద్‌కు మంత్రి సమాధానమిచ్చారు.

—

బొంబాయి ప్రముఖ వ్యాపారస్తుడు భార్యతోపాటు అరెస్టు

బొంబాయి, జూన్ 4

ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త యాజమాన్యముగల ఒక ఫర్ము కొన్ని రసాయనిక యెరువుల సరఫరానుగూర్చి జరిగిన పరిశోధన ఫలితముగా పారిశ్రామికవేత్తను ఆయన భార్యను అహమదాబాదుపోలీసు అరెస్టుచేసింది

అహమదాబాద్ పోలీసు నిన్న ఉదయము వారంటుతో ఇచటికివచ్చి వారిని అరెస్టుచేసి వెంటనే అహమదాబాద్‌కు తీసుకు వెళ్ళింది. ఈమధ్య లోకసభలో ఫర్ము రసాయనిక యెరువుల సరఫరానుగూర్చి ప్రస్తావన వచ్చింది.

.....

ధనక్‌వాడిలో ఘర్షణ

పూనా, జూన్ 4

ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరములోగల ధనక్‌వాడిలో అక్రమవ్యాపారాన్ని చేసేవారికి పోలీసులకు ఘర్షణ జరిగి ఇద్దరికి తీవ్రముగా గాయాలు తగిలినవి. గాయపడిన వారిలో పోలీసు హెడ్ కానిస్టేబుల్ గూడా ఉన్నాడు.

పంజాబు శాసనసభ ఆమోదించిన ఆదనపు పన్నుల బిల్లు

రాష్ట్రపతి ఆమోదించగూడదని ప్రతిపక్షీయుల విజ్ఞప్తి

లుధియానా, జూన్ 4

దాదాపు 8 కోట్ల అదనపు పన్నులను విధించుటకు ఉద్దేశించి పంజాబు విధానసభ, పరిషత్తు ఆమోదించిన బిల్లుకు ఆమోదము తెలుపగూడదని అభ్యర్థిస్తూ పంజాబు శాసనసభ ప్రతిపక్షసభ్యులునిన ఇచటకి విచ్చేసారు.

నూతనముగా తలపెట్టిన పన్నులు హరిజనులు వెనుకబడినవారిపై భారం కాగలవని 80 మంది ప్రతిపక్షసభ్యులు పాల్గొన్న నిన్నటి సమావేశములో అభిప్రాయము వెలిబుచ్చబడింది.

—...

బెడిగ్రామములో జరిగిన ఘర్షణలో ఒకరి మృతి

జామ్‌నగర్, జూన్ 4

బెడిగ్రామములో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు చనిపోవడము నలుగురు తీవ్రముగాగాయపడటము జరిగింది. ఈఘర్షణలో మరణించిన నూర్‌మహ్మద్ కాబు ఆలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చెందినవారు.

పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.

రైల్వే ప్రయాణీకుల రేట్లు సవరింపు

లోకసభలో రైల్వే ఉప మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 4

కొద్దిదూరపు మూడవ తరగతి ప్రయాణీకుల రేట్లలో ఏవో కొన్ని కేసులు మినహా రైల్వే ప్రయాణీకుల రేట్లన్నీ 1962 జులై మొదటి తేదీ నుండి బదునయాపైసల యూనిట్లలో లెక్కకట్టబడుతవని రైల్వేల ఉప మంత్రి శ్రీ ఎస్- వి- రామస్వామి నేడు లోకసభలో ఒకప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిస్తూ తెలిపాడు-

రైల్వే ప్రయాణీకుల రేట్లు అతిగా పెరుగకుండా ఉండేందుకయి స్వల్ప దూరంగల కొన్ని కేసులలో మినహాయింపు ఇవ్వబడుతుందని శ్రీ రామస్వామి వివరించారు,

ఒకటి రెండు నయాపైసల బిళ్ళలు ఉండవని రైల్వే స్టేషన్‌లో కొందరు బుకింగ్ క్లర్కులు అంటూండటం వల్ల ఎక్కువడబ్బును టికెట్లకయి చెల్లింపవలసి వస్తున్నదని పలువురు ఫిర్యాదు చేశారని అట్టి అసౌకర్యాన్ని తొలగించడానికి బదుపైసల నాణెములలో రైల్వే రేట్లసరిచేయడానికి సంకల్పించబడిందని శ్రీ రామస్వామి మరో ప్రశ్నకుసమాధాన మిచ్చారు.

కేరళ మిశ్రమ ప్రభుత్వ వివాదాలు

తన ప్రసక్తి తెచ్చినందుకు గవర్నర్ విచారం

త్రివేండ్రం, జూన్ 4

కేరళలో మిశ్రమ మంత్రివర్గము కొనసాగింపుపై తలెత్తిన వివాదంలో తన ప్రసక్తిని తెచ్చినందుకు గవర్నర్ శ్రీ వి- వి- గిరి విచారం వెలిబుచ్చాడని రాజభవన్ ప్రతినిధి యొకరు చెప్పారు.

పత్రికల్లో గవర్నర్ అభిప్రాయాలనుగూర్చి చేసిన పూహాగానాలు అసలు పరిస్థితులను గమనించి చేసినవి గావని, తనను వివాదంలోకి ఈడ్చుట తగదని గవర్నర్ కోరాడు.

కేరళ ప్రజలు మిశ్రమ ప్రభుత్వాన్ని కొనసాగించాలనియే అభిలషిస్తున్నారని గవర్నర్ కేంద్రానికి వ్రాసినట్లు ఒక మలయాళం దినపత్రిక వ్రాసింది. ఆపత్రికవార్తపై గవర్నర్ విచారపడ్డారట.

తపతీనదిలో ముగ్గురిమృతి

సూరత్, జూన్ 4

నిన్న ఇక్కడ తపతీనదిలో ఈత కొట్టబోయి ముగ్గురు చనిపోయారు- ఈ ముగ్గురు వివాహార్థం నదికివచ్చారని వీరిలో ఒకరు ఈతకై నదిలోదిగి ప్రాణసంరక్షణార్థమై కేకలుపెట్టగా మిగతా ఇద్దరు నీటదుమికి ఈతా నదిపాలయినారు-

.....

జాతీయ సహాయతానిధి

న్యూఢిల్లీ, జూన్ 4

వాణిజ్యపరిశ్రమల మంత్రాంగ ఉద్యోగులు అధికారులు పొదుపుచేసిరు-10,20-63 న. పై. జాతీయ సహాయతానిధికి ఇచ్చినందుకు ప్రధాని నెహ్రూ కృతజ్ఞతలు తెలిపారు-

.....

యు.ఎస్.లో 40 మంది నిరశనదీక్ష

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 4

పసిఫిక్‌లో యు ఎస్. అణు పరీక్షలకు వ్యతిరేకంగా క్రిస్టమస్ దినికిపోవు ప్రయత్నించిన బోటును యునైటెడు స్టేట్సు ప్రభుత్వం స్వాధీనంచేసుకున్నందుకు 40 మంది శాంతికాముకులుబదు రోజుల ఉపవాస దీక్షను ప్రారంభించారు-

.....

ఆంధ్రప్రదేశ్ హైవేస్ సిబ్బంది సంస్థ తృతీయ వార్షికోత్సవం

విజయవాడ, జూన్ 4.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ తృతీయ వార్షికోత్సవం యీనెల 16,17 తేదీలలో విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు (విశాలాంధ్ర సంపాదకులు) అధ్యక్షతన జరుగుతుంది రాష్ట్రప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం.ఎల్.ఏ. వార్షికోత్సవ సభలను ప్రారంభిస్తారు.

హైవేస్ మాజీ రోలర్ డ్రైవర్ శ్రీ ఎస్. వైకుంఠం సభాధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు వెల్లంకి విశ్వేశ్వరరావు ఎం.ఎల్.ఎ; ఎ. సర్వేశ్వరరావు ఎం ఎల్. ఏ; వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ; మందపాటి నాగిరెడ్డి, బి. ధర్మభిక్షం ఎం.ఎల్.ఏ; జోస్యభట్ల సత్యనారాయణ ప్రభృతులు సభలకుహాజరవుతారు.

అమెరికా పరీక్షల నాపకున్న రష్యా గూడ పునః ప్రారంభించే సూచన

సోవియట్ ప్రభుత్వ ప్రకటనపై పశ్చిమ దేశాల పరిశీలకుల ఊహాగానం

మాస్కో, జూన్ 4

అమెరికా పసిఫిక్‌లో జరుపుచున్న అణ్వాస్త్ర పరీక్షలకు జవాబుగా రష్యా త్వరలో పరీక్షల నారంభించవచ్చని ఇచటి పశ్చిమ దేశాల పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా పరీక్షలను నిరసిస్తూ గత రాత్రి సోవియట్ ప్రభుత్వంజారీచేసిన ప్రకటనపై పై విధంగా ఊహాగానము చేయబడింది.

వాతావరణంలో అణ్వస్త్రముల పరీక్షలను అమెరికా నిలుపకపోతే రష్యా భద్రతాచర్యలకింద తగుచర్యలు తీసుకోవాల్సివస్తుందని రష్యా ప్రభుత్వ ప్రకటనలో హెచ్చరించబడింది

తిరిగి పరీక్షల నారంభించినచోట్ల పరీక్షలు తీవ్రస్థాయిలో నియగలవని, విశాల ప్రాంతాలపై రేడియోధార్మత ప్రసారాలకు ప్రతిష్టంభన యేర్పడుతుందని, భవిష్యత్తులో వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణాన్ని చేయజాలరని, వాతావరణం గూడా మారిపోతుందని రష్యా హెచ్చరించింది.

—...

పూనా, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో నల్గురి మృతి

బెంగుళూరు, జూన్ 4

నేటి ఉదయం హుబ్లీకికొన్ని మైళ్ళదూరంలో పూనా బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంవల్ల నల్గురు చనిపోయారు, 62 మందికి గాయాలుతగిలినవి.

ఈ రైలు ఇంజను మొదటి మూడు బోగీలుపట్టాలుతప్పినదనిమరోముగ్గురికి స్వల్పగాయాలు తగిలినవి.

కుందగోల్ సాన్ని స్టేషన్‌లమధ్యగల బన్నహల్లిమధ్య తెల్లవారుఝామునబదు గంటలకు ఈప్రమాదంజరిగింది.

చనిపోయినవారిలోముగ్గురుప్రయాణీకులు ఒక రైల్వే ఉద్యోగిఉన్నారు. 28 మందికి తీవ్రగాయాలు 85 మందికి స్వల్పగాయాలు తగిలినవి

—

ట్రాన్సిస్టర్ రేడియో చోరి

ఎల్లారెడ్డి, జూన్ 4

ఎల్లారెడ్డి తాలూకా పోచారం బజారులో గత నెల 26న జరిగిన వైద్యుల సమావేశానికి హాజరైన శ్రీ సంగీసాహెబ్ [డి.హెచ్] గారి ట్రాన్సిస్టర్ రేడియో అపహరించబడినది. సమావేశంలో పాల్గొన్న వైద్యులు యీ సంఘటనకు విచారించి ఆ ప్రాంతమంతా వెతికిరి. చివరకు రేడియో సెట్టు సోషల్ వర్కర్‌గా పనిచేస్తున్న అన్నారావు అనే వానివద్ద దొరకిందని తెలుస్తున్నది. [స్వ వి]

వార్తా.....!

వైద్యుడు "బొంబై-కా-చోర్ చూడుమని తన రోగిని ఆజ్ఞాపించుతాడు

రాజవ

నోటీసు

ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాల, ఆర్మూరు

ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాల, ఆర్మూరు తేది 1-6-62 నుండి తెరువ బడినది. కావున ఈ పాఠశాల ఉప విద్యార్థులందరును జూన్ మొదటి తేది నుండి హాజరు కావలయునని ఇందు మూలమున తెలుప బడుచున్నది.

బాలికా పాఠశాలల ఇనస్పెక్ట్రెస్ కార్యాలయం

హైద్రాబాద్ ప్రాంతం

(బషీర్‌బాగ్ రోడ్, హైద్రాబాద్-దక్కన్) (ఆంధ్రప్రదేశ్)

ప్రకటన

1. సెకండరీ గ్రేడు బేసిక్ శిక్షణ:-

ఈ కోర్సులో ప్రవేశానికి అవసరమైన సాధారణ విద్య కనీసార్హత హైచ్. ఎస్. సి., హైచ్. ఎస్. సి. బహుళార్థ సాధక, ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానితో సమానమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన పరీక్షలో ఒక్క ప్రయత్నంలో ఉత్తీర్ణత. పై పరీక్షలో విడివిడిగా ఉత్తీర్ణులైనప్పటికీ, విశ్వవిద్యాలయ కోర్సులు చదువుటకు లేక పబ్లిక్ సర్వీసులలో చేరుటకు అర్హులైన వారికికూడ ప్రవేశం యివ్వబడుతుంది. అర్హులైన అభ్యర్థులు అవసరమైనంతమంది లభించని పక్షంలో, విడివిడిగా ఉత్తీర్ణులై విశ్వవిద్యాలయంలో చదువుటకు, పబ్లిక్ సర్వీసులలో చేరుటకు అర్హులుకాని వారి విషయంకూడా పరిశీలించబడుతుంది. ఎన్నికయిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ. 35 స్టయిపెండు ఇవ్వబడుతుంది. బోధన తెలుగు, ఉర్దూ లలో జరుగుతుంది.

2. హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు బేసిక్ శిక్షణ:-

ఈ కోర్సుకి కనీస విద్యార్హత కొత్త 8 లేక పాత 7 లో ఉత్తీర్ణత అనగా మిడిల్ లేక 8 వ. ఫారం ఎన్నికయిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ. 30 స్టయిపెండు ఇవ్వబడుతుంది. బోధన తెలుగులో మాత్రమే జరుగుతుంది. తెలుగుద్వారా శిక్షణ పొందలేదని అభ్యర్థులు దరఖాస్తు చేయనవసరంలేదు.

3. వయస్సు :-

1-7-62 నాటికి 15 సంవత్సరాలునిండి 25 సంవత్సరాలు దాటని అభ్యర్థులు పై కోర్సులలో చేరుటకు అర్హులు. బి. సి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు గరిష్ఠవయోపరిమితి 5 సంవత్సరాలు సడలించబడవచ్చు.

అభ్యర్థులందరు విధిగా హాస్టలులో ఉండాలి. ఎన్నికయిన అభ్యర్థులు, శిక్షణానంతరం విద్యాశాఖలో అయిదు సంవత్సరాలు పని చేస్తామని ఒప్పందం, సెక్యూరిటీ బాండ్లు వ్రాసియివ్వాలి. అట్లా చేయని పక్షంలో, శిక్షణాకాలంలో వారికి ఇచ్చిన స్టయిపెండులు "సూరిటి" ల నుంచి రాబట్టుకొనబడతవి.

పై పరతులను నెరవేర్చే అభ్యర్థులు, నిర్ణీతఫారాలలో తమ దరఖాస్తులను దిగువ సంతకం చేసినవారికి 11-6-62 దాటకుండా పంపాలి. వాటితోపాటు ధృవపరుపబడిన అర్హతా సర్టిఫికెట్టు, డొమిసైల్ సర్టిఫికెట్టు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల, మతంమారిన క్రైస్తవుల విషయంలో సాంఘిక సంక్షేమ శాఖ లేక రెవిన్యూశాఖ ఇచ్చిన కులం సర్టిఫికెట్టుల ప్రతులను జతచేసి పంపాలి. సెకండరీ గ్రేడు కోర్సుకి దరఖాస్తుచేసేవారు సందర్భాన్ని బట్టి హైచ్. ఎస్. సి. హైచ్. ఎస్. సి. బహుళార్థసాధక లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షమార్కుల మెమోరాండం ధృవపరుపబడిన ప్రతినిజతపరచాలి.

ఈ సందర్భంలో, యీ ప్రకటనకు ముందు పంపిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

ఫారం

1. పేరు :- 2. తండ్రి పేరు :-
3. అర్హత :- హైచ్. ఎస్. సి. లేక దానికి సమానమైన ఇతర పరీక్షలో ఒక్క ప్రయత్నంలో ఉత్తీర్ణులై నారా లేక విడివిడిగా ఉత్తీర్ణులయారా- హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు శిక్షణకు దరఖాస్తు చేసేవారికి యీ కాలం వర్తించదు-
4. ట్రయినింగు కోర్సు పేరు అనగా సెకండరీ గ్రేడా లేక హయ్యర్ గ్రేడా
5. ఏ భాషలో తాను శిక్షణ పొందకోరుచున్నది.
6. పుట్టిన తేదీ, 1-7-62 నాటికి వయస్సు.
7. కులం, శాఖ (సబ్ క్యాస్టు).
8. జన్మ స్థలం.
9. ప్రస్తుత చిరునామా.
10. హైదరాబాద్ లేగంపేటలోగల ప్రభుత్వ స్త్రీల బేసిక్ ట్రయినింగ్ పాఠశాలలో ప్రవేశం దొరకని పక్షంలో, తాను ఏ ఏ జిల్లాలలో శిక్షణ పొందగోరుతున్నది- ఇందునిమిత్తం తెలంగాణా ప్రాంతంలోని మూడు జిల్లాలను ముందు ప్రాధాన్యత వరుస క్రమంలో పేర్కొనాలి.

గమనిక:- ఇంటర్వ్యూ లేదు. స్థలాలను తెలిపేందుకై స్వంత చిరునామా గల స్టాంపులుగల కవరును పంపాలి.

సం. కమలా రాపోలి

బాలికా పాఠశాలల ఇనస్పెక్ట్రెస్, తెలంగాణా ప్రాంతం,
బషీర్ బాగ్ రోడ్, హైద్రాబాద్-దక్కన్,
ఆంధ్ర ప్రదేశ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

వీనస్ పిక్చర్స్:

పెళ్ళి కానుక

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, కృష్ణకుమారి.

దర్శకత్వం:- శ్రీధర్.

దీపక్ మహల్ - హైద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30.

—నవయుగ విడుదల.



హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

జూన్ 6 బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే). 7-30 ఆర్. జానకీదేవి, 8-00 ఆం.వా. 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగబహార్, 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం. స్త్రీలకార్యక్రమం, 1-30 బాపూరావ్: ఖయాల్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ బి పలె, 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోతలకు, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 లోతలుకోరిన పాటలు, 8-00 నాటిక (మద్రాసు నుండి రిలే), 8-30 ప్రసంగము, 8.40 అలీ అక్బర్ ఖాన్: సరోద్, 8.55 ఢిల్లీ నుండి రిలే, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 సుగం సంగీత్, 10-00 బాపూరావ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ పలె, 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ పలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ పలె, 2-00 ఆర్. జానకీదేవి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ పలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ పలె, 9-15 సంగీత రూపకమునుండిపాటలు, 9-30 హైద్రాబాద్ ఎ పలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ. 7-30 హైద్రాబాద్ ప లె. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే). 1-30 రెంబోలు వెంకట శాస్త్రి: వీణ 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తా చిత్ర సమీక్ష, 7-40 విరామ సంగీతం. 7-45 లలిత సంగీతం: వై. ఫణిభూషణాచారి 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము, 8-55 పార్లమెంటులోనేడు. 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతము: వై. ఫణిభూషణాచారి, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 డి. సూర్యప్రభ: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

...—

తకావీలు శిస్తుబకాయాల బలవంతపు వసూళ్ళు

విశాఖాబాద్ సమితి గ్రామాలలో

(స్వ. వి.)

హైద్రాబాదు, జూన్ 4

విశాఖాబాద్ సమితిలోని కెరెల్లి తదితరగ్రామాలలో తకావీ ఋణాలు తదితర బకాయాల వసూలు కు స్థిర చరాస్తులు జప్తుచేయడంజరుగుతున్నది. ప్రస్తుతచట్టాన్ని అనుసరించి చరాస్తులు అనగా వంటపాత్రలు వ్యవసాయమునకు పనికివచ్చే పశువులను జప్తుచేయడానికి వీలులేదు. అయినను రెవెన్యూఅధికారులు చరాస్తుల జప్తు చేయడంవల్ల ఋణగ్రస్తుల బంధువులో ఇతరులో వదిమందిలో వారి గౌరవాన్ని కాపాడుటకు ఆదుకొనవలసి రావడం లేక ఉన్న ఆస్తుల అమ్మివేసి బకాయాల చెల్లించడమో జరుగుతున్నది.

కెరెల్లి సమీపగ్రామంలో ఈమధ్య వ్యవసాయదారుల పశువులు కరి జప్తు చేయబడినవట.

దేవరకదిర బ్లాకులో నిర్బంధోచిత విద్యా పథకం

వర్తమాన సంవత్సరములో దాదాపు 150 నేలు ఖర్చుకాగలదని అంచనా

దేవరకదిర, జూన్ 4

వర్తమాన సంవత్సరములో దేవరకదిర పంచాయతి సమితి ప్రాంతంలో 6-8 సంవత్సరాల పిల్లలు 4868 గురు నిర్బంధోచిత ప్రాథమిక విద్యావథకం క్రిందకు తేబడతారని గత నెల 30 న జరిగిన సమితి మూడవ స్థాయీ సంఘ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ కె.కె. రెడ్డి తెలియజేశారు-

ఈ విద్యాసంవత్సరం అమలుపరచబడనున్న యీ పథకానికి రు- 1,49,593 ఖర్చు కాగలదని అంచనా వేయబడినట్లు రెడ్డిగారు తెలియజేశారు-

పథక వివరాలను విద్యావిస్తరణాధికారి స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు- ఆడియో విజువల్ పరికరాలు మొదలగువాటిని కొనేందుకు ప్రభుత్వం రు- 10 వేలు మంజూరు చేసిందని ఎస్- ఇ- ఓ- తెలిపాడు- ఈ మొత్తములో నుండి కొంతడబ్బును వెచ్చించి సమాచార కేంద్రానికి పుస్తకాలు కొనాల్సియుందని బి- డి- ఓ- చెప్పారు-

జూన్ 1 వ తేదీన 4 వ స్థాయీ సంఘ సమావేశంగూడ జరిగింది- ఎట్టికాలమైనా రాకపోకలకంతరాయ మేర్పడకుండా లింక్ రోడ్లను నిర్మించుటకు అవసరమైన డబ్బు అభ్యమైందని బ్లాకు రెండవ దశకు రాకముందే మొత్తము డబ్బు ఖర్చు చేయబడునని, గోపన్నపల్లి, దేవర్ కదిరరోడ్డుకలవర్టులు గూడ నిర్మించ బడతాయని సమావేశానికధ్యక్షత వహించిన శ్రీ కె- కె- రెడ్డి తెలియజేశాడు- ముత్యాలం పల్లి నుండి వేమకు రోడ్డు యీ సంవత్సర మే నిర్మింపబడుతుందని ఆయన అన్నారు-

ఒకటవ స్థాయీసంఘసమావేశానికి గూడ శ్రీ కె- కె- రెడ్డి అధ్యక్షత వహించారు- గ్రామ సేవకులందరు కార్యాలయ నిబ్బంది సైకిళ్లు కొనేందుకై ఋణాలు మంజూరు చేయబడినవి-

...—

నగరంలోని అనారోగ్య పరిస్థితులు

గుంటూరు మునిసిపల్ కమీషనర్‌కు పట్టణ కాంగ్రెసు సభ్యుల వివరణ

(స్వ. వి.)

గుంటూరు, జూన్ 4

పట్టణ కాంగ్రెసు కమిటీచే నియమింపబడిన ఉపసంఘ సభ్యులు మునిసిపల్ కమీషనర్ ఆఫ్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి సూర్యనారాయణగారిని యిటీవల కలుసుకొని నగరములోని అనారోగ్య పరిస్థితులను గూర్చి వివరించారు- మునిసిపల్ కమీషనర్‌ను కలుసుకొన్న రాయబార వర్గములో యీక్రింది సభ్యులు కలరు:

శ్రీయుతులు: కొత్త వెంకటేశ్వర్లు ప్రెసిడెంటు పట్టణ కాంగ్రెసు కమిటి తమ్మారంగారెడ్డి పి. సి. సి. సభ్యులు తుమ్మపూడి శ్రీరాములు, వై-తిరుపతయ్య, వచ్చిపులుసు సుబ్రహ్మణ్యము, చావలి సూర్యనారాయణ. వరికూటి వెంకటరెడ్డి, శ్రీమతి యం. మాదె-

రహదారులు, పైరం, మురుగు దొడ్లుగా తయారౌచున్నవని అవేక ప్రాంతాలలో పాకిదొడ్లు నిర్మించి తతణం అవారోగ్య పరిస్థితులను అరికట్టాలని, సభ్యులు కమీషనరుగారికి తెలిపినారు- దుర్గంధపూరితంగాతయారౌచున్న రోడ్లజాబితాను గూడ వివరించారు-

నీటి కరువు ఈయేడాది వివరీతంగా ఉన్నదని దీనివలన ప్రజలు పడే పాట్లు వర్ణించరానివిగా ఉన్నవని వీనిని తొలగించటానికి, లారీలచేత నీళ్ళను పోయించాలని ఇంకను ఇతర మార్గాలను గూడా అన్వేషించి పరిస్థితులను వెంటనే అదుపులోపెట్టాలని ఉపసంఘ సభ్యులు కమీషనరు గారికి తెలియజేశారు- ఇతర అంశాలను గూడ వివరించిచెప్పారు- శ్రీ బి- సూర్యనారాయణగారు సావధానముగా విని, అవసరమయిన చర్యలు తతణం తీసికోగలమని అన్నారు. --

విశాఖాబాద్ - ధారూర్ మధ్యరోడ్డు

లేనందువల్ల ప్రజలకు ఇబ్బంది

హైద్రాబాద్, జూన్ 4

హైద్రాబాద్ జిల్లాలోని విశాఖాబాద్ నుండి కారెల్లి - ధారూర్‌లకు రోడ్డు సౌకర్యం లేదు- ఉన్న బాటశాలువలు గుంటలు పుర్రెలతో కడు ప్రమాద భరితంగా ఉన్నది.

వర్షాకాలంలో జీపులలో పోవడం గూడా సాధ్యం కాదు- విశాఖాబాద్ పంచాయత్ సమితివారు ఈ గ్రామాల పంచాయత్ కమిటీలు రోడ్డునునిర్మించడంద్వారా రాకపోకలపౌకర్యాన్ని అభివృద్ధి పరచిననే ఈ గ్రామాల ప్రజలకు మెక్కువ ప్రయోజనము చేకూరగలదు- (స్వ- వి-)

నగరంలో ఉర్దూ ఆర్ట్సుకాలేజి

జూన్ నాల్గవవారంలో ప్రారంభమయ్యే సూచన

హైదరాబాదు, జూన్ 4

ఉర్దూ ఆర్ట్సు కాలేజీ ప్రారంభ వర్గ మొదటిసమావేశం ఈనెల 1న రాష్ట్రీ భవనాలు కమ్యూనిటీహాళ్ల శాఖల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షతన జరిగింది.

సంస్థపాలకవర్గ సభ్యులుగా వున్న ఖాన్ బహదూర్ సి. బి. కారాపూర్వాలా [పాలకవర్గ ఉపాధ్యక్షులు] డా. ఎస్. ఎం. ఖాదరీ జోరే, శ్రీ జానకీ ప్రసాద్, శ్రీ ఎస్. యం. యూనస్ శ్రీ దేవులపల్లి రామానుజరావు శ్రీ హబీబుర్ రహమాన్ డా. రాజ బహదూర్ గౌర్, శ్రీ అబీద్ అలీ ఖాన్, హుస్సేనిషహీద్ ప్రభృతులు సమావేశానికి హాజరైనారు.

సమావేశంలో ఉర్దూ కళాశాల నియమావళిని సభ్యులు ఆమోదించి సంస్థ గుర్తింపు కొరకు విశ్వవిద్యాలయ అధికారులకు వ్రాయాలని నిశ్చయించారు. పి.యు.సి తరగతులలో ఉర్దూ కాలేజీని యీ విద్యా సంవత్సరములోనే (జూన్ 4 వారంనుంచి) ప్రారంభించుటకు సమావేశంలో నిర్ణయంతీసుకోబడినది.

శ్రీయుతులు హబీబుర్ రహమాన్ అబీద్ అలీఖాన్ ప్రభృతులు సంస్థ పాలకవర్గ ప్రధాన సంయుక్త కార్యదర్శులుగా యెన్నికైనారు

...—

హిందీ ఆర్ట్సుకాలేజీలో మూడేండ్ల డిగ్రీ కోర్సు

ఈ విద్యాసంవత్సరంలో ప్రారంభించుటకు ఉస్మానియా అనుమతి

హైద్రాబాదు, జూన్ 4

ఈవిద్యాసంవత్సరంలో మూడేండ్ల బి. ఎ. డిగ్రీకోర్సు ప్రారంభించుటకు ఉస్మానియా యూనివర్సిటీ హిందీ ఆర్ట్సు కాలేజీకి అనుమతి యిచ్చింది.

విద్యానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో హిందీ కళాశాల భవననిర్మాణ కార్యక్రమం జూలై నెలలో ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. ఈ భవన నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం మూడెకరాల నివేశన స్థలాన్ని కేటాయించింది. ప్రస్తుత మీ సంస్థ ప్రేంబాగ్‌లో నిర్వహించబడుచున్నది1963జూన్ లో యిది నూతన భవనాలలోకి తరలించబడుతుంది. గత ఏప్రిల్ లో జరిగిన పి.యు.సి. పరీక్షలకు యీ కాలేజి నుంచి 72 మంది విద్యార్థులు హాజరైనారని శ్రీమతి శారదాదేవి అనే విద్యార్థిని యీ పరీక్షలందు మొదటి శ్రేణిలో కృతార్థురాలైనదని తెలుస్తున్నది

1962 ఏప్రిల్ 24 కు ముందు ఉత్పత్తి చేసిన వస్త్రాలు

ప్రాసెసింగు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూన్ 4

1962 ఏప్రిల్ 24 కు ముందు తయారుచేసిన పత్తి, ఉన్ని, రేయాన్ కృత్రిమ, పట్టువస్త్రాల ప్రాసెసింగుకు అనుమతించిన గడువు కాలం సరిపోదని వర్తకులపక్షం నుంచి విజ్ఞాపనలు వచ్చినందున, ఆగడువు తేదీని 1962 జూన్ 15 వరకూ పొడగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదనీ, ఆలోగా ప్రాసెసింగు పూర్తయితే కేంద్ర ఎక్సైజు పన్ను చెల్లించనవసరంలేదనీ కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

నేఫాలీ అస్సామీ భాష

ఉన్నత పాఠశాలలలో బోధనా భాషగా ఉండాలని అభ్యర్థన

గౌహతి, జూన్ 4

ఈశాన్య సరిహద్దు ప్రాంతములో అస్సామీ భాషనే సెకండరీ విద్యలో బోధనాభాషగా కేంద్ర విదేశాంగ మంత్రాలయంవారు ప్రకటించాలని ఇక్కడి బహిరంగసభలో ఒకతీర్మానం ద్వారా అభ్యర్థించబడింది-

వాచిన్ బాగ్దోలి హాలులో విద్యార్థుల సంఘం ఈ సమావేశాన్నిఏర్పాటు చేసింది- ...—

అల్జీరియాలో హింసా చర్యలు

అల్జీర్స్, జూన్ 4

నిన్న అల్జీరియాలో హింసా చర్యలకు గురై ఇద్దరు మరణించారు. ముగ్గురు గాయపడినారు

చనిపోయిన ఇద్దరు గాయపడిన వారిలో ఇద్దరు ముస్లిం లే. ...—

అగ్నిప్రమాదంలో ఇద్దరిమృతి

రాజ్‌కోట్, జూన్ 4

ధ్రాగధ్రా తాలూకాలోని చాబ్ బార్డి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకతల్లి ఆమె శిశువుచిక్కుకొని చనిపోయారు-

ఫ్లాట్ వెలిగిస్తుండగా బట్టకు నిప్పంటుకొని ఈ ప్రమాదం సంభవించింది-

వెనిజులా తిరుగుబాటు

న్యూయార్క్, జూన్ 4

వెనిజులా రాజధాని కారాకాస్‌కు 65 మైళ్ళ దూరంలో గల పుర్టోకాబెల్లోలో సంకుల సమరం కొనసాగుతున్నదని ఇక్కడికి వర్తమానము అందింది- శనివారం ఉదయం నౌకాధిరంగి దళంవారు వెనిజులా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన సంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు.

.....



మెసర్స్ కల్యాణసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూన్ 4

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్కులు బియ్యం	55-00 58.25
గుజ్జులు	59-00 60-00
నెం. 19 నెంబర్లు	51-00 58-00
దొడ్డు బియ్యం	47-00 51 50
గర్కలు	51-00 52-00
జానకరాలు	55.00 58.00
బంగారు తీగెలు	65-00 68 00
స్టాటెబియ్యం	42.00 45-00
24 నెంబర్లు	65.00 66-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-00
కొత్త సాంబర్లు	65-00 76-00
పాత సాంబర్లు	84-00 90-00
కుసుమ బియ్యం	57-00 58-00
పచ్చజొన్నలు	38-00 40-00
చట్టిజొన్నలు	39-00 42 00
తెల్లజొన్నలు	45-00 50-00
వమపు	161-00 162-00
కందులు పెద్దవి	50-00 53-50
కందులు చిన్నవి	45-00 48-00
మినుములు	76-00 80-00
పెసలు	45-00 46 00
పెసలు	50-00 53-00
ఉలవలు	28-00 31-00
తెల్లం	47-00 53-00
మిరపకాయలు	154.00 216-00
చింతపండు	64-00 85-00
పుల్లగడ్డ	8.50 12-50
యెల్లిగడ్డ	74-00 80-00
తెల్లనువ్వులు	106-00 135-00
ఆముదాలు	61-00 61-50
వరిధాన్యాలు	57-00 60-00
కుసుమలు	59.00 61-00
ఇలాతిపల్కు పెద్దది	102-00 108-00
ఇలాతిపల్కు నం॥ 16	74.00 79-00
జన్నిగోధుమలు	56-00 62 00
ఎర్రజన్నిగోధుమలు	59.00 64-00
పత్తిగింజలు	84 00 87-00
కందిపప్పు పెద్దది	70-00 78-00
కందిపప్పు చిన్నది.	64 00 68-00
పెసరపప్పు	53-00 57-00
మినుపపప్పు	107-00 110-00
పెసరపప్పు	70-00 72-00
మంచినూనె	17-88 18-00
పల్కునూనె 10 కిలో	18-19 19-25
కల్నిపిండి	24.50 24.62

5, 6, 7 తేదీలు

మ॥ 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు

సంఘం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, వైజయంతిమాల, అంజలిదేవి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5886.

7 వ సంయుక్త వారం

వరలక్ష్మీ పిక్చర్స్‌వారి

దక్షయజ్ఞం

(తెలుగు)

తా॥ ఎన్.టి. రామారావు, దేవిక, ఎస్ వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్ - హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి - వరంగల్

శశిమహల్ - రాయ్‌చూర్.

మోహన్ - నిజామాబాద్.

—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

ప్రకటన

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం మున్సిఫ్ కోర్టులో

ఓ. ఎస్. నెం. 2/1/1962.

వాది.

చిక్కిరాజు శ్రీనివాసరావు s/o మట్టపల్లి రావు
చలకుర్తి గ్రామం, మిర్యాలగూడెం తాలూకా నల్లగొండ జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.

ప్రతివాదులు :-

1. తుమ్మలపల్లి చిన వారయ్య s/o చిన్న లక్ష్మయ్య చలకుర్తి, నివాసం. మిర్యాలగూడెం, తాలూకా.
2. తుమ్మలపల్లి రంగయ్య s/o చంద్రయ్య డిటో గ్రామం.
3. తుమ్మలపల్లి చంద్రయ్య s/o చిన్న లక్ష్మయ్య " "
4. పెద్దిరెడ్డి రాములు s/o నర్సయ్య " "
5. తుమ్మలపల్లి ముత్తారెడ్డి s/o చంద్రారెడ్డి నివాసం అంగడిపేట H/O పెదఅరిశర్లపల్లి దేవరకొండ తాలూకా.
6. చిక్కిరాజు వెంకట్రామమ్మ w/o మట్టపల్లిరావు నివాసం చలకుర్తి గ్రామం మిర్యాలగూడెం తాలూకా.

దావా :- డిక్లరేషన్ ఆఫ్ టైటల్ అండ్ రికవరీ ఆఫ్ పొజిషన్ సర్వే నెం. 594 య 19-34 గుంటలు శిస్తు 10-0 నది రూపాయలు దొరగడ్డ చల్కఅనే చలకుర్తి గ్రామంలోగల దానిని గురించి.

ఈ వ్యవహారంలో ప్రతివాదులు సమనులు తీసికొనకుండ కాలహరణము చేయుచున్నారు. 2, 3 సార్లు సమనులు ప్రతివాదుల యిండ్లకు కోర్టునుంచి అంటించనైనవి. ఈ ప్రతివాదులు హాజరు కాగలందులకు తిరిగి వాయిదానాడు యీ కేసులో సదరుకోర్టులో ది. 12/6/62 నాడు ఉన్నందున, వారు హాజరుకాని యెడల వారి పరోక్షమున కేసు విచారణ జరుగునని యిందుమూలముగా తెలియచేయనైనది ఈ ప్రకటన కోర్టువారి ఉత్తర్వు ప్రకారం చేయునైనది.

ఇట్లు

వాది తరపున సి. వెంకట్రాంరావు, అడ్వొకేట్,
మిర్యాలగూడెం.

రాజా బహద్దుర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల

నారాయణగూడ, హైద్రాబాద్ (ఆం. ప్ర)

కళాశాల 11-6-1962 సోమవారం నుండి తెరువబడును. 1962-63 సంవత్సరమునకు పి. యు. సి. (హ్యూమానిటీస్ మరియు సైన్సు) 3 సం॥ డిగ్రీకోర్సు (ఆర్ట్సు మరియు సైన్సు) మరియు పి. యు. సి. హ్యూమానిటీస్ తెలుగు మీడియం తరగతుల ప్రవేశమునకు దరఖాస్తు ఫారము 0-50 న. పై (పోస్టేజి అదనము) కెల్లించిన కాలేజీ కార్యాలయములో లభించును.

తదుపరి మార్పులబట్టి కాలేజీలో దిగువ కాంబినేషనులు గలవు.

పి. యు. సి.

సైన్సు- 1. ఫిజికల్ మరియు బయోలాజికల్ సైన్సులు
హ్యూమానిటీస్ (ఇంగ్లీష్ మీడియం)

1. ఎకనమిక్స్ మరియు హిస్టరీ
2. ఎనమిక్స్ మరియు సివిక్స్
3. ఎకనమిక్స్ మరియు సోషియాలజీ
4. సివిక్స్ మరియు హిస్టరీ
5. హిస్టరీ మరియు సోషియాలజీ
6. మోడరన్ లాంగ్వేజ్ మరియు హిస్టరీ
7. మోడరన్ లాంగ్వేజ్ మరియు క్లాసికల్ లాంగ్వేజ్
8. హిస్టరీ మరియు క్లాసికల్ లాంగ్వేజ్

హ్యూమానిటీస్ (తెలుగు మీడియం)

1. హిస్టరీ మరియు ఎకనమిక్స్
2. సోషియాలజీ మరియు ఎకమిక్స్
3. సోషియాలజీ మరియు హిస్టరీ
4. సివిక్స్ మరియు ఎకనమిక్స్

3 సం॥ డిగ్రీ కోర్సు

సైన్సు- 1. కెమిస్ట్రీ, బాటనీ. జూయాలజీ

ఆర్ట్సు.

1. మోడరన్ లాంగ్వేజ్. క్లాసికల్ లాంగ్వేజ్ మరియు ఎకనమిక్స్.
2. మోడరన్ లాంగ్వేజ్, క్లాసికల్ లాంగ్వేజ్ మరియు సోషియాలజీ.
3. మోడరన్ లాంగ్వేజ్, హిస్టరీ మరియు పొలిటికల్ సైన్సు
4. మోడరన్ లాంగ్వేజ్, సోషియాలజీ మరియు ఎకనమిక్స్
5. మోడరన్ లాంగ్వేజ్, పొలిటికల్ సైన్సు, ఎకనమిక్స్
6. పొలిటికల్ సైన్సు. క్లాసికల్ లాంగ్వేజ్ మరియు ఎకనమిక్స్
7. సోషియాలజీ, క్లాసికల్ లాంగ్వేజ్ మరియు ఎకనమిక్స్.

విద్యా యోగ్యతల సర్టిఫికెట్లతో దరఖాస్తులు కాలేజీకి 28-6-62 లోపు అందజేయవలెను.

ప్రిన్సిపాల్

14వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

రీగల్ రాహత్ మహల్

ఖైరతాబాద్ ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

మార్కండేయ- వరంగల్

—పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

శ్యామ్‌ప్రసాద్ మూవీస్ సమర్పించు

స్వర్ణగౌరి

(తెలుగు)

తా॥ శాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం, సంధ్య, లక్ష్మీదేవి, ఉదయకుమార్.

దర్శకత్వం: వై. ఆర్. స్వామి (ఎమ్. ఎ.)

సంగీతం: ఎమ్. వెంకటరాజు

అశోక్ హైద్రాబాద్.

మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30.

—జగత్ పిక్చర్స్ విడుదల.

12 వ సంయుక్త వారం



మంచిమనసులు చూడండి

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ నికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీ నివాస్ వరంగల్ — అశోక్ నిజామాబాదు

సోదర సోదరీమణులారా!

గుండమ్మ రాకకై నిరీక్షించండి:
మీ కుటుంబ వ్యవహారముల తక్కవరుచగల అధికారము శక్తిగల
ఉత్తమ ఇల్లాలు.
విజయావారి:

గుండమ్మ కథ (తెలుగు)

తా: నాగేశ్వరరావు, జమున, ఎస్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ. — నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

7-6-62 (గురువారం)
సా॥ 2-45 కు గొప్ప విడుదల

ప్రభాత్ & అలంకార్
హైదరాబాదు — సికింద్రాబాదు

ప్రేక్షకులకు గమనిక:
7-6-62 న రెండు థియేటర్లలోను 3 ఆటలు:
ప్రభాత్‌లో శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు;

అడ్వాన్సు బుకింగ్:
ఉన్నత తరగతులకు ఉ॥ 10-0 నుండి 1-0 గం॥
మరియు ఆటల సమయముల యందు.

మరియు రామా- వరంగల్. మోహన్- నిజామాబాద్
విజయ విడుదల.

కెన్యాలోని ఆఫ్రికా యూరోపియన్లు

దేశాన్ని విడచివెళ్లాలని జోమో కెన్యాట్టా

నైరోబి, జూన్ 4

దేశపట్టాలను గౌరవించని ఆఫ్రికా, యూరోపియా వారు మూటాముల్లె కట్టి తరలిపోవాల్సిందేనని కెన్యాఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (కాను) నాయకుడు జోమో కెన్యట్టాహెచ్చరించారు.

ఇచటికి 80 మైళ్ళ మేరలోనున్న థికాలో "కాను" కార్యకర్తల ర్యాలీ సందర్భంగా ఉపన్యసిస్తూ ఒకవేళ వారు వెళ్ళకపోతే మనము బలవంతంగా నెట్టాల్సివస్తుందని ఆయన అన్నారు.

కెన్యావలస స్వాతంత్ర్యాన్ని ఆఫ్రికా యూరోపియనులకన్న కెన్యా ఆఫ్రికా డెమోక్రాటిక్ యూనియన్ (కాడు)వ్యతిరేకిస్తున్నారని ఆయన చెప్పారు. "కాడు" సభ్యులు తమ స్నేహితులను నాశనం చేయుటకుపూనిన కీటకాలని కెన్యెట్టా వర్ణించాడు.

మద్రాసు గుల్షాతిరాక

మద్రాస్, జూన్ 4

జూలై మాసాంతమున కృష్ణా, గోదావరి జిల్లాల పైనివేదికను అందజేయనున్న గుల్షాతి ఉత్కమండ్ నుండి న్యూఢిల్లీ వెళ్తూ నేడిచటికి వచ్చారు.

కొన్ని అంశాల విషయంలో మరికొంత సాంకేతిక సమాచారాన్ని సేకరించే ఉద్దేశంతో యిచటికి వచ్చినట్లు శ్రీ గుల్షాతి తెలిపారు. మద్రాసు రాష్ట్రప్రభుత్వాధికారులతో ఆయన నేడు చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి

వార్షికమహాసభలువాయిదా

హైదరాబాదు జూన్ 4

నేడు యీసభల ఆహ్వానసంఘము మండలి కార్యాలయమునందు సమావేశమై సభాప్రయత్నములు ఎక్కువ లోభస్కరముగా జరుపుటకు తేదీలలో స్వల్పమార్పు అవసరమని అభిప్రాయపడినందుననూ కొందరుపెద్దలు, వలు మూలలనుండి వైద్యులు వచ్చి పాల్గొనుటకు కూడా అనుకూలముగా నుండుటకునూ యీసభలు 9,10,11 లుగాక జూన్ 9,4 [illegible] జరుపుటకు నిర్ణయించడమైనది మహాసభల తేదీలు ముందు ప్రకటించబడునని ఆహ్వానసంఘ ప్రధానకార్యదర్శి తెలియచేస్తున్నారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత తొలగింపునకు సత్వర చర్యలు

కేంద్ర ప్రభుత్వానికి ప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అధ్యక్షులు శ్రీ జయచంద్ లోహాడే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సౌకర్యానికి యేర్పడ్డ క్లిష్ట పరిస్థితిని వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఒక మెమొరాండాన్ని అందచేశారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు యేర్పడ్డ గడ్డు పరిస్థితులను తొలగించుటకు సత్వర చర్యలు తీసుకొని పారిశ్రామిక రంగంలో ప్రగతి సాధనకై జరిగే కృషికి దోహదం చేయవలసిందని కేంద్ర ప్రభుత్వానికి ఆయన మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు

పంతులమ్మలుగా గృహిణులు

పశ్చిమజర్మనీవిద్యావిధానంలో కొత్తపోకడ

హేంబర్గ్ (జాడ్), జూన్ 4

ప్రాథమిక విద్య గరపడానికి బడులలో ఉపాధ్యాయులులేరు. ఈకొరత తీర్చడానికి పశ్చిమ జర్మనీలో కొత్త విధానాలు ప్రవేశపెడుతున్నారు. లోయర్ సాక్సనీలో మొదట ఈ ప్రయోగం ఏప్రిల్ 1962 నుండి ప్రారంభించి అమలు జరుపినారు. ఈ నూతనపథకం ప్రకారం శాపురం చేసుకునే గృహిణులు ఇకముందు ప్రాథమిక తరగతుల్ని నిర్వహిస్తారు. పిల్లల తల్లి దండ్రులు, విద్యావేత్తలు, విద్యాధికారులు అతి వివాదగ్రస్తమైన ఈప్రయోగ ఫలితాలకై ఆతృతతో నిరీక్షిస్తున్నారు. వీరికి అల్పకాల శిక్షణ ఇస్తారు. ఆ శిక్షణలో నేర్చుకున్న పద్ధతులు పిల్లలకు పాఠాలు నేర్పేటప్పుడు అలవర్చుకోవాలి. శిక్షణానుభవానికే ప్రాధాన్యం ఇస్తారు. వారి పనితనంలోని శాగోగులను గూర్చి వాలు గుమాపాలపాటు చూచినవిదవ వారిని ఉపాధ్యాయులుగా నియోగిస్తారు. ప్రాతపరీక్ష ఉండదు. పాఠాలు చెప్పటంలో వారు పాటించిన నైపుణ్యాన్నే లెక్కలోనికి తీసుకుంటారు. ఉపాధ్యాయ యోగ్యతాపత్రంతో అసలుపనిలేదు.

పంతులమ్మలుగా నియోగింపబడిన గృహిణుల్ని సహాయ ఉపాధ్యాయినులన్నారు. 'పదో కొంత ప్రయోజనకరమైన పనిచేస్తున్నందుకు మేము గర్విస్తున్నాము' అని ఒక పంతులమ్మ అంది. ఆమె తండ్రి ఒక ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు. ఆమె ఉన్నత కళాశాల విద్య నభ్యసించింది. కాని తలోపున వివాహమగుటవల్ల పంతులమ్మ అవుదామనుకొన్న ఆశ కాస్తా అడుగంటింది. పిల్లలు పుట్టేరు. అందులో ఒకామెకు పెళ్లి ఈడు వచ్చింది. ఆమెకూడ వివాహమాడింది. ఇలా మన పంతులమ్మకు మనుమలకు చదువు చెప్పే భాగ్యం కల్గిందన్న మాట. మరొక గృహిణి పంతులమ్మతండ్రి అకాలమరణం వల్ల చదువుకు స్వస్తిచెప్పవలసి వచ్చింది. ఇంతకాలానికి కొత్తవిద్యా విధానం వల్ల ఆమె పంతులమ్మ అయినందుకు సంతోషించింది. "చదువుచెప్పడం చాల అద్భుతమైనది" గా ఆమె పేర్కొన్నది.

పశ్చిమజర్మనీలో మొత్తంపదిలక్షల మంది బాలబాలికలు ప్రాథమిక పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్నారు. సరాసరి ప్రతి ముప్పైఎనిమిది పిల్లలకి ఒక పంతులు చొప్పున ఉన్నారు. మంది ఎక్కువగుటవల్ల ప్రతివిద్యార్థి విషయంలోను ప్రత్యేకశ్రద్ధ చూపలేక పోతున్నారు. రాబోయే రెండు మూడేళ్లలోనూ ఈ పరిస్థితి మారుతుంది. ఒకలక్ష ముప్పైవేలుగు వేల ప్రాథమికోపాధ్యాయుల లోనూ సుమారు పదిహేనువేల మంది షష్టిపూర్తిచేసుకున్నవారే. 1135 మంది 65 పడ్డికు పైబడినవారు, వయస్సు రెల్లిపోవుట పల్ల వారందరికీ విశ్రాంతి యివ్వాలి. కాని ప్రస్తుతం ప్రాథమికోపాధ్యాయ వృత్తికి శిక్షణ పొందుతున్నవారు 1180 మంది మాత్రమే. పరిష్కరించడానికి ఇదిగడ్డుసమస్యగా పరిణమించింది అయినప్పటికీ విద్యాశాఖాధికారులు సమస్యా పరిష్కారమార్గంకనిపెట్టారు. గృహిణి పంతులమ్మ అను నూతన పథకాన్ని రూపొందించారు.

అయితే ఈనూతన పథకానికి నిరోధం లేకపోలేదు. సాంప్రదాయ ఉపాధ్యాయ వర్గంవారు నూతన విద్యా విధానాని విమర్శించి ప్రభుత్వానికి మహజర్లువంపేరు. ఉపాధ్యాయ సంఘాలు కూడా కొత్త విధానాన్ని గర్హిస్తూ విజ్ఞప్తులు పంపేయి. అల్పకాల శిక్షణ పొందిన గృహిణులు ఉపాధ్యాయ వృత్తి దక్షత నిర్వహించలేరని వారి విజ్ఞప్తుల సారాంశం. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో చాల సంవత్సరాలు చదివి పట్టం పొందినవారిని అల్పకాలిక శిక్షణ పొందిన గృహిణులతో సమానం చేయడం శోచనీయమన్నారు. ఇంతకీ ఈనూతన విద్యా విధానాన్ని మెచ్చుకున్నవారి సంఖ్యయేయెక్కువ. ఒక పెద్దప్రాథమిక ప్రధానోపాధ్యాయుని జీవితంలో అనుభవం పొందిన గృహిణి పంతులమ్మలు కొత్తగా ఉపాధ్యాయ పట్టం పొందిన వారికంటె మేలని పేర్కొన్నది. పిల్లల్ని కని వారిని సాకి పెంచి పెద్దవాళ్లుగా చేసిన గృహిణులే ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తారని విద్యామంత్రిత్వ శాఖ అభిప్రాయం. కొత్తగా పట్టంపొందిన వారికి జీవితానుభవం తక్కువ. వీరికంటె శాపురంచేసుకుంటూఉన్నవారు మరింత చక్కగా పిల్లలకు నచ్చేటట్లు పాఠాలు చెప్పగలరని అధికారులనుకుంటున్నారు. (యు.పి యస్.)

.....

కుటుంబ నియంత్రణ వ్యవహారాల ప్రథమ రాష్ట్ర మహాసభ జూలై హాల్లో జూన్ 7, 8 తేదీల్లో జరుగుతుంది. ప్రతిపంచాయత్‌నుండి ఇద్దరేసి ప్రతినిధులు హాజరవుతారు.

మల్యాల బ్లాకు యువజన మండలి సభలు

కరీంనగర్, జూన్ 4

కరీంనగరంజిల్లా జగిత్యాలతాలూకా మల్యాల బ్లాకు యువజనమండలి సభలు ఈ మధ్య తక్కళ్ళపల్లిలో జరిగాయి. ఇదే సందర్భములో వాణీగ్రంథాలయము హార్షికోత్సవము కూడా జరిగినది. ఈ సభలు రెండు రోజులు బ్రహ్మాండముగా జరిగినాయి.

మొదటిరోజు సభకు శ్రీ విజయరంగారావ్ ఎమ్-ఎల్-ఎ-జిల్లాపరిషత్ చైర్‌మన్ అధ్యక్షత వహించారు. శ్రీ సయ్యద్ నూరుల్ హుసేన్ జాఫరీ కలెక్టర్ గారి ప్రారంభోపన్యాసము జరిగినది- జిల్లా బ్లాకుల యువజన సంఘం కన్వీనర్ శ్రీ యం. వి. నర్సింహారెడ్డి గారు స్వాగతపత్ర సమర్పణ గావించారు-

కలక్టరు శ్రీ సయ్యద్ నూరుల్ హుసేన్‌గారు జిల్లా పరిషత్ చైర్‌మన్ శ్రీ విజయరంగారావుగారు శ్రీ బి. వెంకటరామారావు గారు (జిల్లాలైబ్రరీ అధ్యక్షులు) శ్రీ జియా ఉద్దీన్ సెక్రటరీ జిల్లాపరిషత్ శ్రీ పతిరావు (గంగాధర్ బ్లాకు) చైర్‌మన్‌చేసిన ప్రసంగాలలో యువకుల కర్తవ్యాలను విధులను పూర్వం యువకులు జనబరచిన శ్రద్ధను ఈనాడు యువకులు చేయుచున్న కార్యక్రమాలను వివరిస్తూ దేశభవిష్యత్తు యువకులపై ఆధారపడియున్నదని యువజన సంఘాలు సంఘటితం కావాలని సందేశంయిచ్చారు. శ్రీ యం. వి నర్సింహారెడ్డిగారు (కార్యదర్శి జిల్లా) గ్రంథాలయసంఘం నివేదికచదివారు.

తర్వాత శ్రీ విజయరంగారావు గారు గ్రంథాలయ ప్రారంభోత్సవము చేశారు. గ్రంథాలయ పదర్శనము తిలకించారు. మిడిల్ స్కూలును కలక్టరు, జిల్లా పరిషత్ చైర్‌మన్ శ్రీ బి. వెంకట్రామారావుగార్లుసందర్శించి శ్లాఘించారు.

రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులచే యువకులచే బుర్రకథ చెప్పబడినది.

రెండవరోజు శ్రీ యం మోహన్ రెడ్డి (సర్పంచ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు) గారి అధ్యక్షతన శ్రీ బి. వెంకట్రామారావుగారు ప్రసంగించారు. శ్రీ బి-డి-ఒ- కృష్ణానందం, వెంకటయ్య, శ్రీయం-మోహన్ రెడ్డి ఉపన్యాసాలు యువకులచర్చల అనంతరం శ్రీ రాజేశ్వర్ రావుగారు కన్వీనర్‌గా కమిటీ ఏర్పరచబడినది.

...—

రాష్ట్ర గవర్నర్ కు డి. యి. ఎ. సిఫార్సు

హైదరాబాద్, జూన్ 4

టీచర్ల ట్రైనింగ్ పొందగోరు అభ్యర్థులకు మెట్రిక్యులేషన్ పరీక్షలో ఇంగ్లీషుకు 40 శాతం మార్కులు రావాలన్న నిబంధనను రద్దు చేయవలసిందని రాష్ట్ర గవర్నరుకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖడైరెక్టర్ సిఫార్సు చేశారు.

అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య రాష్ట్రశాఖ చేసిన విజ్ఞప్తి దృష్ట్యా విద్యాశాఖ డైరెక్టర్ పై చర్య తీసుకొన్నట్లు తెలుస్తున్నది

కావలయును

"8 పేజీలుగల నేత వార పత్రిక, కంపోజింగ్ కొరకు కంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు కంపోజిటర్లు అవసరమున్నారు. వివరములకు మేనేజర్ నేతా ప్రింటింగ్ ప్రెస్, రాజ మొహల్లా, హైదరాబాద్ గారిని సంప్రదించవలయును.

మేనేజర్

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం యేమనగా నా కొమార్తె అనుసమ్మ భర్త కాడికొండ శంకరయ్య C/o కాడికొండ నారాయణ మోకం నర్సింగు గార్కి తన భార్యయగు అనుసమ్మను వదలిపెట్టి నాలుగు సంవత్సరములు గడిచెను. ఇంత వరకు మా దగ్గర వున్నది. నేటి నుండి వారం రోజులలోపల్ని నీ భార్యను తోలుకపోగలరు. నీవు రానట్టు అయితే ఆ పైన నీ బాధ్యత వుండగలదు. అట్టి తర్వాత నీ భార్య పైన నీకు ఏ మాత్రం అధికారం వుండదు.

ఇట్లు
రూకం మల్లయ్య
మొకాం: పాశం మైలారము.

రాకపోకలు

ఆర్థిక, సహకారశాఖలమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి జూన్ 7వ తేదీన ఢిల్లీనుండివిమానంలో హైద్రాబాదుకు వస్తారు- జూన్ 9వ తేదీ రాత్రి బయలుదేరి నిడదవోలుకు వెళ్తారు- అక్కడి నుండి కొత్తపేటకువెళ్తారు. జూన్ 11వ తేదీన విజయవాడకువచ్చి అదేరోజు విమానంలో హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య జూన్ 8వ తేదీ ఉదయం విమానంలో బయలుదేరి మద్రాసుకు వెళ్తారు- అక్కడి నుండి చిత్తూరు, మదనపల్లి, తిరుమల కొండలకు వెళ్లి జూన్ 11 వ తేదీ సాయంత్రం హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

వ్యవసాయ శాఖమంత్రి శ్రీ బలరామరెడ్డి జూన్ 5 వ తేదీన ఉదయం బయలుదేరి కామారెడ్డికి వెళ్తుతారు. అక్కడినుండి నిజామాబాదు, ఆర్మూరు, జాలకొండ, రంజిల్లు, యెడ్లపల్లి, బోధన్, రుద్రూరు, కోటగిరి, జాన్సీవాడ, బొప్పానపల్లి, యెల్లారెడ్డి, మద్దూరు, ప్రాంతాల్లో పర్యటించి జూన్ 7 వ తేదీన రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

దేవాదాయ మంత్రిణి శ్రీ మతి టి.యన్. సదాలక్ష్మి జూన్ 6వ తేదీన ఢిల్లీ నుండి హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

రెవిన్యూశాఖమంత్రి శ్రీ యన్-రామచంద్రారెడ్డి జూన్ 7 వ తేదీన ఉదయం బయలుదేరి అలంపురం వెళ్తుతారు- అక్కడినుండి యావర్టపాడు, కర్నూలు, దోర్నాల్. శ్రీశైలం వెళ్ళి జూన్ 10 వ తేదీన సాయంత్రం హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిణి ఎ.సి. సుభ్రారెడ్డి జూన్ 7న మదనపల్లి నుండి బయలుదేరి రాయచోటికి వెళ్తుతారు. అక్కడినుండి కడప కర్నూలులకు వెళ్ళి జూన్ 10వ తేదీ ఉదయము హైద్రాబాదుకు తిరిగి వస్తారు. జూన్ 11 వ తేదీన విమానములో బయలుదేరి విశాఖపట్నం వెళ్తుతారు. అక్కడినుంచి శ్రీకాకుళం చింతపల్లి, ఎగువ సీలేరు జ్యాంపు, సింహాచలం, మాచ్‌ఖండ్, జాలాపుట్ వెళ్ళి జూన్ 14 వ తేదీన సాయంత్రం హైద్రాబాదుకు తిరిగి వస్తారు-

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, జూన్ 5

బంగారం 10 గ్రాం	125-50
ఆర్నోక్ చిప్	"125-75
సవరను	99-00
వెండి (100)	218-00
వెండిచిల్లర	2-27

హిందీ భాషాభివృద్ధికై కృషిచేస్తున్న సంస్థల వివరాల సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 4

హిందీ భాషాభివృద్ధికి 1957-58 నుంచి 61-62 వరకు కృషిచేసినసంస్థల వివరాలను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ సేకరిస్తున్నది. ఏదో ఒక చట్టం క్రింద రిజిష్టరై అట్టి కృషిని నిర్వహించిన సంస్థలన్నీ 1962 జులై 10వ తేదీలోగా ఈక్రింది అంశాలకు సంబంధించిన సమాచారం తెలియజేయాలి. సంస్థపేరు, పూర్తి చిరునామా, ఏచట్టం క్రింద రిజిష్టరైనది, ఆ సంస్థ ఏరాష్ట్రములో పనిచేస్తున్నది. 1957-58 నుంచి 61-62 వరకు ఆ సంస్థ నిర్వహించిన కృషి శాలూకు సంగ్రహ నివేదిక. సమాచారం అందజేయవలసిన చిరునామా: అండర్ సెక్రటరీ (హిందీ) మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్.

ప్రకటన

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం మున్సిఫ్ కోర్టులో
O. S. నెం. 22/1/1962

వాదులు:-
(1) గుడిపాటి కూనయ్య S/o నాగయ్య
(2) యీ వెంకయ్య " "

ప్రతివాదులు:-
1. జానపాటి పుల్లయ్య S/o కోటయ్య, 2. గుడారి ఇద్దయ్య S/o నర్సయ్య, 3. పిట్టల యల్లయ్య S/o రామయ్య, 4. బుక్కా పెద అయ్యన్న S/o దుర్గయ్య, 5. బుక్కా చిన్న అయ్యన్న S/o అంతయ్య, 6. పిట్టల పోమయ్య కొడుకు రాములు, 7. చంద్రవెంకలచ్చయ్య కొడుకు నర్సయ్య, 8. బుక్కా బుచ్చయ్య కొడుకు చిన ఇద్దయ్య, 9. ఈ పెద ఇద్దయ్య S/o బుచ్చయ్య, 10 పిట్టల నర్సయ్య కొడుకు ముత్తయ్య, 11. యీ లింగయ్య S/o నర్సయ్య, 12. గుడారి ముత్యాలు S/o నర్సయ్య, 13. యీ యల్లయ్య S/o నర్సయ్య, 14. పిట్టల రామయ్య కొడుకు శంకరయ్య, 15. పిట్టల పోమయ్య కొడుకు వెంకయ్య, 16. చంద్రవంక పాపయ్య S/o లచ్చయ్య, 17. యాతం తిక్కలయ్య S/o పోమయ్య, 18. కట్టెబోయిన తిక్కలయ్య S/o శాయన్న, 19. గుడారి లింగయ్య కొడుకు సుబ్బయ్య, 20. యీ దుర్గయ్య కొడుకు వెంకయ్య, 21. బుక్కా చిన ఇద్దయ్య S/o రామయ్య, 22. బార్ల రామయ్య కొడుకు వెంకయ్య, 23. గోపిశెట్టి యశోదా W/o వెంకటనర్సు, 24. కట్టెబోయిన లింగయ్య S/o శాయన్న 25. యీ శాయన్న కొడుకు పాపయ్య, 26. పిట్టల సోమయ్య కొడుకు యల్లయ్య, 27. గుడారి లింగయ్య S/o లింగయ్య, 28. గుడారి వెంకయ్య కొడుకు దుర్గయ్య, 29. బుక్కా వెంకయ్య కొడుకు పాపయ్య, 30. కట్టెబోయిన శాయన్న కొడుకు పుల్లయ్య 1 నుండి 30 చలకర్తి గ్రామానికి చెందిన పూలగూడెం గ్రామశాపరస్థులు, మిర్యాలగూడెం తాలూకా నల్లగొండ జిల్లా.

దావా-
ఫర్ రికవరీ ఆఫ్ పొజిషన్ యి. 4-1 కుం. సర్వే నెం. 74 మింజమలే, దావా వెంట దాఖల్‌చేసిన ప్లాను ప్రకారం మరియు నష్టపరిహారం వ. మ్యాండేటరీ ఇంజక్షన్ గురించి.

ఈ వ్యవహారంలో ప్రతివాదులు నెం 18-29-28-30 4-7-1-14-25-28-9 మాత్రమే అడ్వొకేట్ శ్రీ మహబూబ్‌అలీ గారిద్వారా కోర్టులో హాజరైనారు. తతిమ్మవారలు సమనులు తీసికోకుండా తప్పించుకుంటూ కాలహరణము చేయుచున్నారు. 2, 3 సార్లు సమన్‌లు ఇండ్లకు కోర్టువారు అంటింపు చేయించినారు. తతిమ్మా ప్రతివాదులు హాజరు కాగలందులకై తిరిగి వాయిదా ఈ కేసులో పై కోర్టులో తి. 12-6-62 వాడు ఉన్నందున వారు హాజరుకాని యెడల వారి పరోక్షమున కేసు విచారించబడునని ఇందుమూలముగా యీ ప్రకటన కోర్టువారి తి. 12-4-62 నాటి ఉత్తర్వు ప్రకారం చేయనైనది.

ఇట్లు,
వాదుల తరపున అడ్వొకేటు
సి. వెంకట్రాంరావు
పోస్టు తాలూకా-మిర్యాలగూడెం
జిల్లా నల్లగొండ (ఆం. ప్ర)

శ్రీ హనుమాన్ వ్యాయామశాల
ఎడ్యుకేషన్ సొసైటీ
కిండర్ గార్టెన్ స్కూల్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్
(రాయల్ టాకీసు వద్ద)

కె. జి. స్కూల్ ఇంగ్లీషు మీడియంకు 5-6-1962 నుండి ప్రవేశములుగలవు. గ్రాడ్యుయేట్లు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన జరుగును.

వివరములకు:- కార్యదర్శి శ్రీ హనుమాన్ వ్యాయామశాల ఎడ్యుకేషన్ సొసైటీ వారిని, ఉ॥ 9-00 నుండి 12-00, సా॥ 5-00నుండి 7-00 గం. మధ్య సంప్రదించండి: (A.A)

8-6-62 శుక్రవారం గొప్ప విడుదల

"బైజుబావర" గూంజ్ ఉఠీ షహనాయ్- విజయభట్
చిత్రముల నిర్మాతలు మరొక మహత్తర చిత్రమును సమర్పించుచున్నారు.
శ్రీ ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

చలనచిత్రరంగంలో ప్రముఖ సంగీత దర్శకుడు:
శంకర్-జైకిషన్.

తా: మాలాసిన్హా, మనోజ్, శశికళ, ఓంప్రకాష్, హెలెన్.

బసంత్- హైద్రాబాద్: ఫోన్: 84472.
ప్యారడైజ్- సికింద్రాబాద్: ఫోన్: 72964
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-45, 3-15, 6-15, 9-30.
ఉన్నత తరగతులకు ఉ॥ 10-0 నుండి 1-0 గం॥
మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—ఫేమస్ పిక్చర్స్ విడుదల.

8-6-62 శుక్రవారం మ॥ 12-30 కు ప్యాలెస్‌లో ప్రారంభం

హాస్యమైన పాటలు: ఉత్తమ వినోదము గల చిత్రం
షమ్మీకపూర్ నటనాకౌశలము తిలకించండి:

నిటి పిక్చర్స్:

వహ్వా క్యా బాత్ హై

తా॥ షమ్మీకపూర్, బిశ్వాజీత్, నిమి, అభిశట్టాచార్య, కె. ఎన్. సింగ్, మోహన్ శోటి, మారుతి, టున్ టున్.

నిర్మాత & దర్శకుడు: హరివాలియా — సంగీతం: రోషన్

ప్యాలెస్-హైదరాబాద్ — చిత్రా-సికింద్రాబాద్ —యూనం పిక్చర్స్ విడుదల

తుపాకులు, తోటాలు, మందుగుండ్లు
క్రొత్త విక్రయశాల తెరువబడినది

ఆరిఫ్
ఆయుధాల, తుపాకుల, మందుల, కర్మాగారము
అల్లాఉద్దీన్ బిల్డింగ్, పత్తర్‌గట్టి — హైద్రాబాద్ (ఆం. ప్ర)
ఫోన్ నెం. 4639
తుపాకుల పని చేయగలిగినవారు అవసరము.
పై నుదహరింపబడిన నూతన అడ్రసు గమనించగలరు.

Edited Printed and Published by N Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A p